


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 247, పేజీలు - 08

శనివారం, ఫిబ్రవరి 21, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## 'ఏఐ' కోసం ప్రత్యేక వార్ రూమ్ అవసరం

### - హైదరాబాద్ అనువైన ప్రదేశమన్న రేవంత్ రెడ్డి



- ఢిల్లీ ఏఐ సదస్సులో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న సీఎం
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్ష
- జీఎస్టీ కౌన్సిల్‌లా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు (ఏఐ సమ్మిట్)కు దేశ, విదేశాల నుంచి అతిథులు హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణ నుంచి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐ సదస్సులో ప్రసంగించారు. ప్రస్తుతం టెక్నాలజీ ప్రపంచం దూసుకెళ్తోందని పేర్కొన్న రేవంత్ రెడ్డి అందులో ఏఐ రాకతో మరింత వేగం పెరిగిందని తెలిపారు. అదే సమయంలో ఈ ఏఐ టెక్నాలజీలో భారత్ కూడా పరుగులు పెట్టాలంటే దాని కోసం కేంద్ర ప్రభుత్వంలో స్పెషల్‌గా ఒక మంత్రిత్వ శాఖను రూపొందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఏఐ వినియోగం, కంట్రోల్, మార్గదర్శకాలు, నేషనల్ సెక్యూరిటీ వంటి అంశాలను ఈ మంత్రిత్వ శాఖ అత్యవసరం అని పేర్కొన్నారు. ప్రపంచ టెక్ దిగ్గజాలన్నీ ఈ ఏఐ సదస్సుకు వచ్చాయని మనం చేసే ఆలోచనలే జీవితాలు మార్చేస్తాయని తెలిపారు. మనుషుల కంటే ఏఐకి మరిన్ని ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు.
సమాజంలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి కొత్త కొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఏ విధంగా మార్చాయో, ఇప్పుడు ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక టెక్నాలజీ అని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఏఐ కేవలం ఇంకో టెక్నాలజీ మాత్రమే కాదని మానవ పరిణామ క్రమంలో చాలా కీలక మలుపు అని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉన్న మెషీన్లు, టెక్నాలజీల లాగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని సమాచారాన్ని విశ్లేషించగలదని దానికి అనుగుణంగా నిర్ణయాలు కూడా తీసుకుంటుందని వెల్లడించారు. అయితే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఏఐ టెక్నాలజీలో పోటీ మొదలైందని ఏఐలో కొన్ని దేశాలు, కంపెనీలు చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉన్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు.

2లో..

## ఎన్నికల్లో డీఎంకే గెలుపుపై ధీమా

### - చివరి ప్రసంగంలో ఏం చెప్పారంటే.?



చెన్నై (ప్రశ్న న్యూస్) మరికొన్ని రోజుల్లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే పార్టీలు ఎత్తుగడలు మొదలు పెట్టాయి. ఈ హీట్‌లోనే ఈ విడతలో ఆఖరి అసెంబ్లీ సమావేశాలు నేటితో ముగిశాయి. ఈ సమావేశాల్లో స్టాలిన్ ప్రభుత్వం తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టింది. ఈ బడ్జెట్ సమావేశాల్లో మాట్లాడిన స్టాలిన్ ఆత్మవిశ్వాసంతో ఎన్నికలకు వెళ్తున్నట్టు ప్రకటించారు. ఫిబ్రవరి 17న చివరి బడ్జెట్ సెషన్ ప్రారంభమైంది. ఆ రోజున, ఆర్థిక మంత్రి తంగం దక్షిణ రాష్ట్ర బడ్జెట్‌ను సమర్పించగా, మంత్రి ఎం.ఆర్.కె. పన్నీర్‌సెల్వం వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించారు. మరుసటి రోజు, మరణించిన నాయకులకు సంతాప తీర్మానాన్ని చదివి వినిపించారు. దీని తర్వాత, బడ్జెట్‌పై చర్చ మరియు మంత్రుల సమాధానాల ప్రక్రియ జరిగింది.

**-చివరి రోజున ముఖ్యమంత్రి ప్రసంగం**

ఈ పరిస్థితిలో ఆఖరి రోజున ముఖ్యమంత్రి స్టాలిన్ శాసనసభను

2లో..

## తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థ రద్దు.?

### -మరో సంచలనం దిశగా రేవంత్ సర్కారు
### -రాజ్యాంగ సవరణ తప్పనిసరా?




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల పరిపాలనా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థలను పూర్తిగా రద్దు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఒక వేళ ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే, తెలంగాణ రాజకీయాల్లో ఇది ఒక పెను సంచలనంగా మారొచ్చు.

**- వ్యవస్థ రద్దుకు కారణాలేంటి.?**

తెలంగాణలో ప్రస్తుతం అమల్లో ఉన్న మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎంపీటీసీ, జడ్పీటీసీల పాత్రపై ప్రభుత్వం సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించింది.

2లో..

## ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు

### - మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక ప్రకటన




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కొన్ని డ్రగ్స్ ముఠాల ఆగడాలు పెరిగిపోతుండటం వారిని

2లో..

## ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్ నవశకం

### -ఢిల్లీ సమ్మిట్‌లో చంద్రబాబు విజన్




అమరావతి (ప్రశ్నన్యూస్)ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పలు కీలక ఒప్పందాలు చేసుకున్నారు.

**- ఏపీని ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం**

ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ కృత్రిమ మేధ కేంద్రంగా మార్చేందుకు తన ప్రణాళికలను వివరించారు. రాష్ట్రాన్ని సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆయన పలు అంతర్జాతీయ ఐటీ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ పర్యటనలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేలా ఏడు కీలక ఒప్పందాలను కుదుర్చుకున్నారు.

**- యువతకు భారీ నైపుణ్యాభివృద్ధి -**
**- ఐబీఎంతో ఒప్పందం**

ఈ సమ్మిట్‌లో కుదిరిన అత్యంత కీలకమైన ఒప్పందాల్లో ఐబీఎమ్ సంస్థతో కుదిరిన ఒప్పందం ఒకటి. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు.

2లో..

## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో సంచలనం

### - దిగ్గజ సంస్థలతో 7 కీలక ఒప్పందాలు




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ రంగాల్లో ప్రపంచ స్థాయి హబ్‌గా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ ముందడుగు వేసింది. భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకుని, యువతకు ఉజ్వల అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరిగిన 'ఇండియా–ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026'లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఐబీఎం, ఐఐటీ మద్రాస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో ఏడు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేసి, దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే ఈ ఒప్పందాల ప్రధాన ఉద్దేశం. ఈ ఒప్పందాలు రాష్ట్రంలో ఏఐ, క్వాంటం రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు మార్గం సుగమం చేయనున్నాయి. విద్యార్థులు, యువతకు అత్యాధునిక సాంకేతికతలో శిక్షణ ఇవ్వడం, ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగాన్ని పెంచడం, తద్వారా పాలనను సులభతరం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

2లో..

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం

### - ఛార్జ్‌షీట్ వెనక్కి పంపిన నాంపల్లి కోర్టు

- అల్లు అర్జున్ సహా 23 మందిపై పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు
- సాంకేతిక లోపాలను గుర్తించిన నాంపల్లి కోర్టు
- హార్డ్ డిస్క్‌లు, పెన్ డ్రైవ్‌లు, సీడీలను జత చేయకపోవడంతో వెనక్కి పంపిన కోర్టు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పుష్ప–2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యావత్ దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన

2లో..

## కల్తీ నెయ్యిపై ఏకసభ్య కమిషన్ నియామకం

### -చైర్మన్ గా స్ట్రిక్ట్ ఆఫీసర్ కు బాధ్యతలు



అమరావతి (ప్రశ్న న్యూస్)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంపై అధ్యయనం జరిపి 45 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని దినేష్ కుమార్‌ను ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన పరిపాలన లోపాలు, టెండర్లపై సమగ్ర పరిశీలన చేసి ఏకసభ్య కమిషన్ నివేదిక

2లో..

## ఏఐ సమ్మిట్‌లో చొక్కాలు విప్పి నిరసన

### - సమర్థించుకున్న కాంగ్రెస్ నాయకత్వం




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేపట్టిన నిరసన తీవ్ర రాజకీయ దుమారం రేపింది. అమెరికాతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకుంటున్నట్లుగా వార్తలు వస్తున్న వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు షర్ట్‌లు విప్పి ప్రదర్శన చేశారు. ఈ ఘటనతో కాంగ్రెస్, బీజేపీ మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం మొదలైంది. ఈ నిరసనను కాంగ్రెస్ పార్టీ గట్టిగా సమర్థించుకుంది. "దేశంలోని యువత, రైతులు, వ్యాపారుల

2లో..

## టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్

### - ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఇది అత్యంత కీలకమైన అప్‌డేట్. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో నగదు రూపంలో రుసుము చెల్లించే విధానానికి స్వస్తి పలకాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగా యోచిస్తోంది.

2లో..

## ట్రంప్ టారిఫ్‌లు చట్టవిరుద్ధం

### - అమెరికా సుప్రీంకోర్టు సంచలన తీర్పు




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలకు సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన విస్తృత టారిఫ్‌లను (దిగుమతి సుంకాలు) అమెరికా సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. 1977 నాటి అత్యవసర చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అధికారం అధ్యక్షుడికి లేదని స్పష్టం చేసింది.

2లో..

# ‘ఏఐ’ కోసం ప్రత్యేక వార్ రూమ్ అవసరం

గతంలో పారిశ్రామిక విప్లవాల్లో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోవడాన్ని గుర్తు చేసిన సీఎం రేవంత్ ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని ముందస్తు జాగ్రత్తలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సర్వీసులు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో అప్రతిహత విజయాలు దక్కించుకున్న భారత్ ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. భారత్‌కు నేషనల్ ఏఐ రోడ్‌మ్యాప్ చాలా అత్యవసరమని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఏఐ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ప్రతీ దశలో సెమీకండక్టర్ చిప్ తయారీ, జీపీయూ సామర్థ్యాలు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఏఐ ప్లాట్‌ఫామ్‌లు, అప్లికేషన్లు వంటి స్పష్టమైన వ్యూహాలతో భారత్ ముందుకు వెళ్లాలని సూచించారు.

ప్రపంచంలో ఏఐ తెస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే హైదరాబాద్‌లో అలాంటి ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరల్డ్ క్లాస్ రీసెర్చ్‌లు చేసేందుకు దేశంలో ఏఐ యూనివర్సిటీని నెలకొల్పాలని సూచించారు.ఏఐ అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఉద్యోగాల కోతపై వస్తున్న ఆందోళనలను ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి ఏఐ కారణంగా కొన్ని రంగాల్లో ఉద్యోగాలు పోవడం ఖాయమన్నారు.

అదే సమయంలో మనం కొత్తగా స్కిల్స్ నేర్చుకోవడం, ఉన్న వాటిని అప్ గ్రేడ్ చేసుకోవడం ద్వారా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐ స్టార్టప్‌లకు సపోర్టు చేసేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్త ఏఐ ఆవిష్కరణల కోసం ఏఐ స్టార్టప్ విలేజ్‌ను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం రెడీగా ఉందని ప్రకటించారు.

# ఎన్నికల్లో డీఎంకే గెలుపుపై ధీమా

ఉద్దేశించి ప్రసంగించారు. ఆ సమయంలో, “గత 5 సంవత్సరాలలో మేము 5 ఆర్థిక నివేదికలను సమర్పించాము, ఈ సంవత్సరం తాత్కాలిక సాధారణ బడ్జెట్, వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టాం. ఈ సమయంలో, ఆర్థిక మంత్రి, వ్యవసాయ మంత్రి ఇద్దరూ బడ్జెట్ పై చర్చలకు స్పందించారు. మేము తిరిగి వచ్చి 2 నెలల్లో ఆ బడ్జెట్‌ను కంటిన్యూ చేస్తామనే నమ్మకం నాకు ఉంది. నాకు ఇచ్చిన బాధ్యతను నేను బాగా నిర్వర్తించాను.” అని తెలిపారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడ ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని ప్రకటించారు. “మేము తిరిగి అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలను కొనసాగిస్తాము. డీఎంకే కూటమికి ఓటు వేశారా లేదా అనే దానితో సంబంధం లేకుండా మేము అందరితో కలిసి ప్రజల కోసం పని చేశాం. ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఏ విధమైన ఘటననైనా వ్యతిరేకించే వారిలో నేను మొదటివాడిని అవుతాను. ఈ గొప్ప అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు తమిళనాడు ప్రజలకు, కొలత్తూర్ నియోజకవర్గ ప్రజలకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.” అని అన్నారు.

**- గవర్నర్ కు, నాకు మధ్య వ్యక్తిగత విభేదాలు లేవు**

ప్రసంగం సమయంలో గవర్నర్ అంశాన్ని ప్రస్తావించారు. “గవర్నర్ కు, నాకు మధ్య వ్యక్తిగత విభేదాలు లేవు. ఆయనకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా, తన గౌరవాన్ని కాపాడుకుని, లోపాలను ఎత్తి చూపిన ప్రతిపక్ష నాయకుడికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అధికార పార్టీ, ప్రతిపక్షం అనే తేడా లేకుండా నాపై ప్రేమ చూపిన సభ్యులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తమిళనాడును మరింతగా

ఉన్నత స్థితికి తీసుకురాగలననే నమ్మకం నాకు కలిగింది. దేనినైనా ఎదుర్కొనే శక్తి నాకు లభించింది, ”అని ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల చివరి రోజును అన్నాడీఎంకే, బీజేపీ సహా పార్టీలు బహిష్కరించాయి. ఇంతలో, ముఖ్యమంత్రి ప్రసంగం తర్వాత, కాంగ్రెస్ పార్టీ నుంచి సెల్వపెరుంధకై, పీఎంకే నుంచి జీకే మణి మాట్లాడారు.

# తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థ రద్దు.?

ఈ వ్యవస్థ రద్దు చేయాలనే ఆలోచన వెనుక మూడు బలమైన కారణాలు కనిపిస్తున్నాయి. ఈ వ్యవస్థ ద్వారా ప్రజల చేత ఎన్నికైన ప్రతినిధులకు క్షేత్రస్థాయిలో సరైన అధికారులు కానీ, నిర్దిష్టమైన బాధ్యతలు కానీ లేవని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. కేవలం పదవులు ఉండి, నిధులు, విధులు లేకపోవడం వల్ల ఆశించిన అభివృద్ధి జరగడం లేదని సర్కారు భావిస్తోంది.

ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థలను రద్దు చేయడం ద్వారా భవిష్యత్‌లో ఈ స్థానాలకు ప్రత్యేకంగా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరమే ఉండదని ప్రభుత్వం యోచిస్తోంది. ఇది ప్రభుత్వ ఖజానాపై భారాన్ని తగ్గించమే కాకుండా తరచూ వచ్చే ఎన్నికల కోడ్ అడ్డంకులను కూడా నివారిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం వ్యవస్థల వల్ల పాలనాపరంగా పెద్దగా ఉపయోగం లేదని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక నిర్ధారణకు వచ్చినట్టు తెలుస్తోంది.

**- ఫిబ్రవరి 23 కేబినెట్‌లో నిర్ణయం!**

ఈ ప్రతిపాదనపై స్పష్టత రావడానికి ఫిబ్రవరి 23న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశం అత్యంత కీలకమైంది. ఈ సమావేంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థల రద్దుపై ప్రభుత్వం చర్చించే ఛాన్స్ ఉంది. ఈ లోగా ఈ అంశంపై ఒక సమగ్ర నివేదికను సమర్పించాలని రేవంత్ ప్రభుత్వం పంచాయతీ రాజ్‌శాఖను ఆదేశించింది. ఈ నివేదికలో ఈ వ్యవస్థల వల్ల జరుగుతున్న లాభనష్టాలు, రద్దు చేస్తే కలిగే పరిణామాలు , ఇతర రాష్ట్రాల్లోని పరిస్థితులను పొందుపరచనున్నారు.

**- రాజ్యాంగపరమైన అడ్డంకులేంటి.?**

ప్రభుత్వం ఈ దిశగా చర్యలు వేగంగా తీసుకుంటున్నా చట్టపరంగా, రాజ్యాంగపరంగా ఈ నిర్ణయం అమలు చేయడం అంత సులభం కాదని తెలుస్తోంది. దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ అనేది 73వ రాజ్యాంగ సవరణ ద్వారా దేశవ్యాప్తంగా ఒకే తీరుగా అమలులోకి వచ్చింది.రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం, రాష్ట్రాలు తమ ఇష్టానుసారం మూడు అంచెల వ్యవస్థలో మార్పులు చేయడం సాధ్యం కాదు. ఎంపీటీసీ, జడ్పీటీసీలను రద్దు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా రాజ్యాంగ సవరణ తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నివేదిక ఆధారంగా, ఈ ప్రతిపాదన చట్టపరంగా, రాజకీయంగా ఎంత వరకు సాధ్యమవుతుందనే దానిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. కేవలం రాష్ట్ర స్థాయిలో ఒక తీర్మానం చేయడం ద్వారా లేదా ఆర్డినెన్స్ తీసుకురావడం ద్వారా ఈ వ్యవస్థను రద్దు చేయడం కుదరదని ఒక వేళ కేంద్రం సహకరించకపోతే ఇది న్యాయపరమైన చిక్కులకు దారి తీస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు

పట్టుకునే క్రమంలో రెచ్చిపోతుండటం తీవ్ర సంచలనంగా మారిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆబ్కారీ శాఖ (ఎక్సైజ్ శాఖ) అధికారుల భద్రత, రక్షణ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కట్టుబడి ఉందని తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తేల్చి చెప్పారు. ఇందులో భాగంగానే గంజాయి, డ్రగ్స్ స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు ఎక్సైజ్ అధికారుల ఆత్మరక్షణ కోసం వారికి ఆయుధాలు ఇచ్చే అంశం.. ఇప్పుడు సర్కార్ పరిశీలనలో ఉందని తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు అవసరమైన ట్రైనింగ్ ఇచ్చి వారికి ఆయుధాలను అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. తాజాగా తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి జూపల్లి మాదక ద్రవ్యాలు అనే మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల అవతలికి తరిమికొట్టి తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే సామాజిక అనర్థాలపై మంత్రి జూపల్లి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం కావాలని ఆయన ఆకాంక్షించారు.మరోవైపు తమ విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలను సైతం పణంగా పెట్టి గంజాయి ముఠా ఆట కట్టించే క్రమంలో ఇటీవల కానిస్టేబుల్ సౌమ్య చనిపోవడం చాలా దురదృష్టకరం అని మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం స్పందించి ఆమె కుటుంబానికి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ.కోటి ఆర్థిక సాయాన్ని అందించినట్లు గుర్తు చేశారు. నిజామాబాద్‌లో జనవరి 23న అక్రమంగా గంజాయి తరలించే ముఠాను పట్టుకునేందుకు ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య తన ప్రాణాలకు పణంగా పెట్టారు. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా గంజాయి ముఠా తమ వాహనంతో ఆమెను ఢీకొట్టి పారిపోయారు. ఈ ఘటనలో తీవ్రగాయాలైన సౌమ్యను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు.

# ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్ నవశకం

ఇది రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

**- విద్య, పరిశోధన రంగాల్లో విప్లవాత్మక మార్పులు**

విద్యార్థుల కోసం ఏఐ ట్యూటర్ ను రూపొందించేందుకు ఐఐటీ మద్రాస్‌తో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అలాగే, క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ తోనూ, క్వాంటం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం యూనిసీసీ సంస్థతోనూ ఎంఓయూలు కుదిరాయి.

వీటితో పాటు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎన్విడియా సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటించారు.

**- వరల్డ్ ఎకనామిక్ ఫోరం రౌండ్ టేబుల్‌లో ప్రసంగం**

ఏఐ ద్వారా పోటీతత్వం అనే అంశంపై వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. ఏఐ అనేది కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అది సామాన్యుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే సాధనమని ఆయన పేర్కొన్నారు. గతంలో కంప్యూటర్ విప్లవాన్ని ఎలాగైతే అందిపుచ్చుకున్నామో, ఇప్పుడు ఏఐ విప్లవంలోనూ ఆంధ్రప్రదేశ్ ముందుంటుంది అని ఆయన ఉద్ఘాటించారు. పాలనలో పారదర్శకత కోసం ఏఐని ఉపయోగిస్తామని తెలిపారు.

**- పారిశ్రామిక దిగ్గజాలతో కీలక భేటీలు**

సమ్మిట్ సందర్భంగా చంద్రబాబు అడోబ్ సీఈఓ శాంతనూ నారాయణ్, ఆటోడెస్క్ ప్రతినిధులు, యునైటెడ్ కింగ్‌డమ్ డెలిగేషన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వివరిస్తూ, అమరావతిని ఏఐ సిటీ గా అభివృద్ధి చేసేందుకు వారి సహకారాన్ని కోరారు.

# కల్తీ నెయ్యిపై ఏకసభ్య కమిషన్ నియామకం

సమర్పించనుంది.

**- ఎవరీ దినేష్ కుమార్.?**

దినేష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన 1983 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్ అధికారి . ఆయన గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. పరిపాలనలో అపారమైన అనుభవం గడించారు. తన సుదీర్ఘ కెరీర్‌లో పౌర సరఫరాలు, ఆహార శాఖ వంటి కీలక విభాగాల్లో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. నిజాయితీ గల అధికారిగా గుర్తింపు పొందిన దినేష్ కుమార్, పదవీ విరమణ తర్వాత కూడా ప్రభుత్వం అప్పగించే కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

**- కమిషన్ విధులు ఇవే..**

ఈ ఏకసభ్య కమిషన్ ప్రధానంగా తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యి కొనుగోలుకు సంబంధించి సిట్ రిపోర్ట్‌లో ఉన్న లోపాలను విశ్లేషించనుంది. 2019 నుండి 2024 మధ్య కాలంలో నెయ్యి నాణ్యత విషయంలో నిబంధనలు ఎలా ఉల్లంఘించారు? టెండర్ నిబంధనలను ఎవరి కోసం మార్చారు? అనే కోణంలో విచారణ జరగనుంది.

అలాగే, బ్లాక్ లిస్ట్ లో ఉన్న కంపెనీలకు కాంట్రాక్టులు ఎలా దక్కాయి, ఇందులో అధికారుల పాత్ర ఎంత అనే దానిపై లోతైన అధ్యయనం చేయనుంది. 45 రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు.

**- నివేదిక అందిన తర్వాత సూత్రధారులపై చర్యలు**

కేవలం పరిపాలనాపరమైన లోపాలను మాత్రమే కాకుండా, ఈ కల్తీ వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించడం ఈ కమిషన్ ప్రధాన లక్ష్యం. లడ్డూ ప్రసాదం పవిత్రతను దెబ్బతీసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి అవసరమైన సిఫారసులను దినేష్ కుమార్ కమిటీ ప్రభుత్వానికి సమర్పించనుంది. సిట్ ఇప్పటికే దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ ఆధారంగా, మరింత లోతుగా విచారణ జరిపి నిర్ణీత కాలవ్యవధిలోగా ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుంది.

**- కమిటీ నియామకం చట్టబద్ధమేనా?**

ఒకే అంశంపై సిట్ విచారణ జరుగుతున్నప్పుడు, మళ్ళీ సమాంతరంగా మరొక విచారణ కమిషన్ నియమించడం చట్ట విరుద్ధమని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. చట్టపరంగా ప్రభుత్వానికి ఏవైనా ప్రత్యేక అవకతవకలు లేదా పరిపాలనాపరమైన లోపాలపై విచారణ జరిపించేందుకు కమిషన్ ఆఫ్ ఇంక్వైరీ యాక్ట్, 1952 ప్రకారం కమిటీలను నియమించే అధికారం ఉంటుంది. సిట్ అనేది కేవలం క్రిమినల్ కోణంలో దర్యాప్తు చేస్తే, ఈ ఏకసభ్య కమిషన్ విధానపరమైన నిర్ణయాలు, టెండర్ల నిబంధనల ఉల్లంఘన వంటి వ్యవస్థాగత లోపాలపై దృష్టి సారిస్తుంది. కాబట్టి, వీటి పరిధులు వేర్వేరుగా ఉన్నంత వరకు ఈ నియామకం చట్టబద్ధమే అవుతుందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. కోర్టులో దీనిపై సవాల్ చేస్తే అది తుది తీర్పుపై ఆధారపడి ఉంటుంది.

# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో సంచలనం

**- ఒప్పందం - 1: యూఎన్ఐసీసీతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**

ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ (యూఎన్ఐసీసీ)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం అమరావతి క్వాంటం వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఒక ఏఐ క్వాంటం నైపుణ్య కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ఏర్పాటు కానుంది. దీనిని ఒక ఏఐ-క్వాంటం డిజిటల్ ఎంబసీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ పాల్గొన్నారు.

**- ఒప్పందం - 2: ఐబీఎంతో లక్ష మందికి శిక్షణ**

ప్రపంచ టెక్ దిగ్గజం ఐబీఎంతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని లక్ష మంది యువతకు క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఐబీఎం గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం ద్వారా పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అందించనున్నారు. ఐబీఎం ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్, ఇతర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**- ఒప్పందం - 3: నీలిట్‌తో ఏఐ, క్వాంటం యూనివర్సిటీకి ఎంవోయూ**

దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్ యూనివర్సిటీని ఏపీలో ఏర్పాటు చేసేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ (నీలిట్)తో ఒప్పందం కుదిరింది. ఈ యూనివర్సిటీకి కేంద్రం నిధులు సమకూర్చనుండగా, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించనుంది. అమరావతిని క్వాంటం కంప్యూటింగ్‌లో జాతీయ హబ్‌గా మార్చడం దీని లక్ష్యం. నీలిట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి ఒప్పందంపై సంతకం చేశారు.

**- ఒప్పందం - 4: స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మాణం**

రాష్ట్ర స్థాయిలో ఐదు అంచెల స్వదేశీ ఏఐ స్టాక్‌ను నిర్మించేందుకు భారత్ జెన్-నెక్స్ జెన్-ఐబీఎంలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇది ప్రభుత్వ సంస్థలకు సేవలు అందించడంతో పాటు, 22 భారతీయ భాషలను అనుసంధానించే వేదికగా పనిచేస్తుంది.

**- ఒప్పందం - 5: కాలిబో ఏఐతో నైపుణ్య బలోపేతం**

రాష్ట్రంలోని 50 ఉన్నత విద్యాసంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేందుకు కాలిబో ఏఐ సంస్థ ముందుకు వచ్చింది.

ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్‌బాక్స్, ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు, ఫ్యాకల్టీకి శిక్షణ ఇవ్వనున్నారు. ఏఐ ఆధారిత కరిక్యులమ్ రూపకల్పనపై కూడా ఈ ఒప్పందంలో దృష్టి సారించారు.

**- ఒప్పందం - 6: వైజర్ సంస్థతో మరో నైపుణ్య కేంద్రం**

అమరావతి క్వాంటం వ్యాలీలో మరో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు వైజర్ సంస్థతో ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది చివరి నాటికి మూడున్నర లక్షల మందికి, 2027 నాటికి ఆరు లక్షల మందికి ఏఐ-క్వాంటం రంగాల్లో శిక్షణ ఇవ్వాలని వైజర్ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

**- ఒప్పందం - 7: ఐఐటీ మద్రాస్‌తో ఏఐ ట్యూటర్**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ట్యూటర్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ ఒప్పందాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ టెక్నాలజీకి చిరునామాగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం

సంగతి తెలిసిందే. 2024 డిసెంబర్ 4వ తేదీన అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా ఆమె కుమారుడు శ్రీతేజ్ కొన్ని నెలల పాటు ఆస్పత్రిలో చికిత్స పొంది కొన్ని రోజుల క్రితమే డిశ్చార్జి అయ్యాడు. అయినప్పటికీ అతడి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగానే ఉండటంతో ఆ కుటుంబానికి తీరని లోటుగా మారింది. మరోవైపు ఈ వ్యవహారంలో కేసు నమోదు కాగా దానికి సంబంధించిన న్యాయ ప్రక్రియ జరుగుతోంది. ఈ క్రమలోనే ఈ కేసులో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సహా పలువురిపై కేసు నమోదు చేసిన పోలీసులు మొత్తం 23 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. అయితే తాజాగా పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీటులో లోపాలు ఉన్నాయని పేర్కొన్న నాంపల్లి కోర్టు మరోసారి రిటర్న్ పంపించింది. ఇప్పటికే ఓసారి ఛార్జిషీటును వెనక్కి పంపిన కోర్టు ఇప్పుడు రెండోసారి కూడా పంపించడం గమనార్హం.

థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని నిర్ధారించిన పోలీసులు, దానికి సంబంధించి అల్లు అర్జున్‌తోపాటు ఇంకో 22 మంది పేర్లను ఛార్జిషీటులో పొందుపరిచారు. పోలీసులు దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ సరిగా లేదని కోర్టు తెలిపింది. హార్డ్ డిస్కులు, సీడీలు, పెన్‌డ్రైవ్‌లను ఆ ఛార్జిషీటుతోపాటు జతపరచలేదని కోర్టు వెల్లడించింది. దీంతో ఆ ఛార్జ్‌షీట్‌ను మళ్లీ వెనక్కి పంపిస్తున్నట్లు పేర్కొంది. పుష్ప 2 ప్రీమియర్ షో చూసేందుకు భారీగా ప్రేక్షకులు సంధ్య థియేటర్ వద్దకు చేరుకోగా అదే సమయంలో సినిమా చూసేందుకు హీరో అల్లు అర్జున్ తన కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి రావడంతో ఐకాన్ స్టార్‌ను చూసేందుకు వాళ్లు ఎగబడటంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫ్యాన్స్‌ను కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించిన పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ కింద పడి అక్కడిక్కడే మృతిచెందారు. ఇక ఆమె కుమారుడు శ్రీతేజ్‌కు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. శ్రీతేజ్ ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. సికింద్రాబాద్ కిమ్స్‌లో కొన్ని నెలల పాటు ట్రీట్‌మెంట్ అందించగా ఆ ఖర్చులన్నీ తామే భరిస్తామని మూవీ టీమ్ హామీ ఇచ్చింది.

**- చార్జిషీటులో అల్లు అర్జున్ పేరు**

పోలీసులు దాఖలు చేసిన చార్జిషీటులో ప్రధానంగా థియేటర్ యాజమాన్యం, ప్రైవేట్ బౌన్సర్ల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా అనుమతించిన దానికంటే ఎక్కువ మంది అభిమానులు వస్తారని తెలిసి కూడా సరైన భద్రతా ఏర్పాట్లు చేయలేదని, క్రౌడ్ మేనేజ్‌మెంట్ లో విఫలమయ్యారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రేక్షకులు లోపలికి వెళ్లే గేట్ల వద్ద బౌన్సర్లు అసభ్యంగా ప్రవర్తించడం, తోపులాటను సరిగ్గా అదుపు చేయకపోవడమే తొక్కిసలాటకు దారితీసిందని వివరించారు.ఈ కేసులో అల్లు అర్జున్ రెండవ నిందితుడిగా ఉన్నారు. ముందస్తు సమాచారం లేకుండా అల్లు అర్జున్ థియేటర్ వద్దకు రావడం వల్ల ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారని, అది తొక్కిసలాటకు దారితీసిందని పోలీసులు చార్జిషీటులో పేర్కొన్నారు. జన సమూహాన్ని నియంత్రించే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోలేదన్న కారణంతో ఆయన్ని ఈ కేసులో నిందితుడిగా చేర్చారు.

# ఏఐ సమ్మిట్‌లో చొక్కాలు విప్పి నిరసన

ఆగ్రహాన్ని యూత్ కాంగ్రెస్ సహచరులు తమ నిరసన రూపంలో వ్యక్తం చేశారు” అని ‘ఎక్స్’ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. “అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడం ద్వారా నరేంద్ర మోదీ మన యువత, రైతులు, వ్యాపారుల ప్రయోజనాలపై దాడి చేశారు. దేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారు” అని తీవ్ర ఆరోపణలు చేసింది. నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ప్రజల గొంతుకను వినిపిస్తామని పేర్కొంది.

కాంగ్రెస్ నిరసనపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. అంతర్జాతీయ సదస్సుకు అంతరాయం కలిగించినందుకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా ఈ నిరసనను “చొక్కాలు లేని, బుర్ర లేని, సిగ్గులేని చర్య”గా అభివర్ణించారు. ఇది దేశానికి అవమానకరమని, భారత్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్, సుందర్ పిచాయ్ వంటి అంతర్జాతీయ ప్రముఖులు హాజరైన సదస్సులో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ, రైతు ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యత అని, ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేసింది. ఒప్పందం పూర్తి వివరాలు వచ్చే నెలలో వెల్లడవుతాయని తెలిపింది. ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు క్యూఆర్ కోడ్‌లతో భారత్ మండపంలోకి ప్రవేశించి ఈ నిరసన చేపట్టారు.

# టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్

అన్నీ అనుకున్నట్లు జరిగితే, 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులు పూర్తిగా రద్దు కానున్నాయి. ఆ తర్వాత టోల్ రుసుములను కేవలం ఫాస్టాగ్ లేదా యూపీఐ వంటి డిజిటల్ మార్గాల ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సంకేతాలు ఇచ్చింది. ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, టోలింగ్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చడమే ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ఫాస్టాగ్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 98 శాతానికి పైగా వాహనదారులు ఫాస్టాగ్ ద్వారానే టోల్ చెల్లిస్తున్నారు. ఈ విజయమే నగదు రహిత విధానం వైపు అడుగులు వేయడానికి ప్రభుత్వానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఫాస్టాగ్‌తో పాటు, దేశంలోని అన్ని టోల్ ప్లాజాల్లో యూపీఐ ద్వారా చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది ప్రయాణికులకు తక్షణ చెల్లింపునకు మరో మార్గాన్ని అందిస్తోంది.ప్రస్తుతం, వాహనం విండ్‌స్క్రీన్‌పై అతికించిన ఫాస్టాగ్ స్టిక్కర్ ద్వారా టోల్ ప్లాజా వద్ద ఆగకుండానే రుసుము ఆటోమేటిక్‌గా ఖాతా నుంచి కట్ అవుతోంది. ఈ విధానం దేశంలోని అన్ని జాతీయ రహదారులతో పాటు, 100కి పైగా రాష్ట్ర రహదారుల టోల్ ప్లాజాల్లో విజయవంతంగా అమలవుతోంది. ఇప్పటికే ప్రభుత్వం డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఫంక్షనల్ ఫాస్టాగ్ ఉండి కూడా నగదు చెల్లిస్తే రెట్టింపు రుసుము, యూపీఐ ద్వారా చెల్లిస్తే 1.25 రెట్లు రుసుము వసూలు చేస్తున్నారు. తాజా ప్రతిపాదన అమలైతే, టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ, ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గుతాయి. ప్రయాణికులకు విలువైన సమయం ఆదా అవుతుంది. టోల్ ఆపరేటర్లకు నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, టోల్ వసూళ్లలో ఆడిట్ నియంత్రణ మరింత సులభతరం అవుతుంది. నగదుపై ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించి, టోలింగ్ వ్యవస్థను 100 శాతం డిజిటలైజ్ చేయడమే లక్ష్యమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తెలిపింది. ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడితే, 2026 ఏప్రిల్ నుంచి జాతీయ రహదారులపై ప్రయాణం పూర్తిగా క్యాష్‌లెస్ అనుభవంగా మారనుంది.

# ట్రంప్ టారిఫ్‌లు చట్టవిరుద్ధం

ఈ మేరకు 6-3 మెజారిటీతో సంచలన తీర్పు వెలువరించింది. ట్రంప్ కార్యనిర్వాహక అధికారాలకు కన్జర్వేటివ్ మెజారిటీ ఉన్న కోర్టు కళ్లెం వేయడం అరుదైన ఘటనగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఈ తీర్పుపై మెజారిటీ తరపున అభిప్రాయాన్ని రాసిన ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్, అధ్యక్షుడి అధికారాల పరిధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. “అపరిమితమైన మొత్తంలో, కాలపరిమితి లేకుండా, విస్తృత స్థాయిలో ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అసాధారణ అధికారాన్ని అధ్యక్షుడు కోరుతున్నారు. రాజ్యాంగబద్ధంగా చూసినప్పుడు, అటువంటి అధికారాన్ని వినియోగించుకోవాలంటే కాంగ్రెస్ (అమెరికా పార్లమెంట్) నుంచి స్పష్టమైన అనుమతి ఉండాలి. కానీ, ట్రంప్ ఆధారపడిన 1977 చట్టానికి ఆ స్థాయి అధికారం లేదు” అని రాబర్ట్స్ తన తీర్పులో పేర్కొన్నారు.అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) కింద అధ్యక్షుడికి అసాధారణ పరిస్థితుల్లో దిగుమతులను నియంత్రించే అధికారం మాత్రమే ఉందని, టారిఫ్‌లు విధించే అధికారం లేదని కోర్టు తేల్చి చెప్పింది.

“ఆర్థిక లేదా విదేశీ వ్యవహారాల్లో మాకు ప్రత్యేక నైపుణ్యం ఉందని చెప్పడం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం మాకు కేటాయించిన పరిమిత పాత్రను మాత్రమే పోషిస్తున్నాం. ఆ పాత్రను నిర్వర్తిస్తూ, ఐఈఈపీఏ చట్టం అధ్యక్షుడికి టారిఫ్‌లు విధించే అధికారాన్ని ఇవ్వలేదని మేము స్పష్టం చేస్తున్నాం,” అని జస్టిస్ రాబర్ట్స్ వివరించారు. ఫెంటానిల్, వాణిజ్య లోటు వంటి అంశాలను జాతీయ అత్యవసర పరిస్థితిగా ప్రకటించిన ట్రంప్, ఈ చట్టాన్ని అడ్డం పెట్టుకుని చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాలపై భారీగా టారిఫ్‌లు విధించారు. ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ దేశాలపై ప్రతీకార టారిఫ్‌లు అమలు చేశారు. ఇందులో భాగంగానే భారత్‌పై 18 శాతం టారిఫ్ విధించారు. దాదాపు 50 ఏళ్ల చరిత్ర ఉన్న ఐఈఈపీఏ చట్టాన్ని టారిఫ్‌ల కోసం ఉపయోగించిన తొలి అధ్యక్షుడు ట్రంప్ కావడం గమనార్హం.

అయితే, ఉక్కు, అల్యూమినియం, రాగి వంటి ఉత్పత్తులపై విధించిన రంగాల వారీ టారిఫ్‌లకు ఈ తీర్పు వర్తించదు. వాటిని వేరే చట్టాల కింద విధించడంతో అవి యథావిధిగా కొనసాగుతాయి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, ఇప్పటికే చెల్లించిన బిలియన్ల డాలర్ల టారిఫ్‌లను తిరిగి పొందేందుకు కంపెనీలు ప్రయత్నాలు ప్రారంభించే అవకాశం ఉంది. కాస్ట్‌కో, టయోటా గ్రూప్, రెవ్లాన్ వంటి వందలాది కంపెనీలు ఇప్పటికే ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తున్నాయి. ఈ తీర్పు ట్రంప్ ప్రభుత్వానికి పెద్ద ఓటమి అయినప్పటికీ, టారిఫ్‌లు విధించే రాజ్యాంగబద్ధమైన అధికారం కాంగ్రెస్‌కు ఇప్పటికీ ఉంది.

# సర్కారు సొత్తు కాజేసిన కాంట్రాక్టర్? :ఇటుక గోపి

- బోయిన్ పల్లి మార్కెట్లో "నాల కవర్ల"పై నిలదీసిన టి ఎమ్మార్పీఎస్ నేత ఇటుక గోపి - మార్కెట్లో గతంలో ఎమ్మెల్యే నిధులతో మంజూరు అయిన "నాల పై కప్పులు" తస్కరించింది ఎవరు.?
- వర్క్ ఆర్డర్ లేక "లక్షల"తో పనులు,సినిమా చూస్తున్న మార్కెట్ అధికారులు.? - జిహెచ్ఎంసి,కంటోన్మెంట్లో టెండర్లు వేసిన అనుభవం లేదు.?
- మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారుల చొరవ అంతకన్నా లేదు,అయిన కూడా నాల పనులు వేగవంతం.? - క్వాలిటీ కంట్రోల్ జాడలేదు.? వర్క్ ఆర్డర్ ఇచ్చిన దాఖలాలు లేవు.? ఇష్టానుసారంగా పనులకు శ్రీకారం
- దీని వెనుక ఉన్న వ్యక్తులు పై చట్టరీత్యా చర్యలు ఉండవా.? ఎవరు పడితే వారు సొంత పెత్తనం చేయడానికి వ్యక్తి గత విషయం - బోయిన్ పల్లి మార్కెట్లో అధికారులు ఉన్నట్ల,లేనట్లా.?







**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో ఎమ్మెల్యే నిధులతో మంజూరు అయిన డ్రైనేజీ పై వేసే బిల్లలు మాయం.? గత ముదు సంవత్సరాలుగా బోయిన్ పల్లి మార్కెట్ లో ఉన్న బయో గ్యాస్ కేంద్రం వద్ద ఉన్న నాల కవర్లు గత కొన్ని రోజుల క్రితం మాయం అయ్యాయి.మార్కెట్లో ఇంత పెద్ద చోరీ చోటు చేసుకుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు మార్కెట్అ ధికారులు.అదృశ్యం అయిన నాల కవర్లు పై స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆర తీస్తే ఎం జరుగుతుందో తెలుసినప్పుటికి అధికారుల్లో ఉలుకు పలుకు లేకుండా పోయింది.ఇదే విషయం పై గత కొన్ని రోజులుగా లోతుగా అధ్యయనం చేసిన"టి ఎమ్మార్పీఎస్ నేత ఇటుక గోపి.అసలు విషయం ఇక్కడే మొదలు అయ్యింది.బోయిన్పల్లి మార్కెట్లో గత ఏడాది క్రితం కంటోన్మెంట్ అధికారులు గంగయ్య బట్టి అనుకుని ఉన్న ప్రహరీ గోడ వద్ద వర్షం నీరు కాలువ పై ఉన్న కవర్లను తొలగించారు. దీంతో కమీషన్ ఏజెంట్లకు ఇబ్బందులు తలెత్తడంతో మార్కెట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.న్యాయం జరగక పోవడంతో సొంత నిధులతో పనులు చేసుకుంటూన్నారు.మార్కెట్ అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా పనులు చేయడం చట్టరీత్యా నేరం.అది గాక అక్షరాలా సుమారు"మూడు లక్షల రూపాయలు" వ్యయంతో నాల పనులు చేపట్టడం,అధికారులకు సమాచారం ఇవ్వకుండా చేయడాన్ని టి ఎమ్మార్పీఎస్ నేత ఇటుక గోపి తప్పు పట్టారు.మరో విషయం ఏమిటంటే స్థానిక ఎమ్మెల్యే నిధులతో మంజూరు అయిన నాల కవర్లు మరో చోట ఉపయోగించడం సరైన పద్ధతి కాదన్నారు.ఇంత పెద్ద మార్కెట్లో అనుభవం లేని కాంట్రాక్ట్ ల ముసుగులో ఉన్న వ్యక్తులు,దీనికి సపోర్ట్ ఇచ్చిన సదురు కమీషన్ ఏజెంట్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో టి ఎమ్మార్పీఎస్ వైపు నుంచి ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు టి ఎమ్మార్పీఎస్ నేత ఇటుక గోపి.అలాగే సదరు కాంట్రాక్టర్ మాట్లాడిన"వాయిస్ రికార్డ్ "తో కోర్టు మెట్లు ఎక్కలాల్సిన పరిస్థితి తీసుకురావద్దని కోరారు.మరో విషయం ఏమిటంటే "పుండు ఉన్న చోట మందు వేయక,మరో చోట ఔషధం వాడుతే లాభం లేదని గోపి పేర్కొన్నారు. అసలు ఎమ్మెల్యే నిధులతో మంజూరు అయిన నాల కవర్లు బయో గ్యాస్ కేంద్రం వద్ద నాల పై వేయాలి కానీ ఆ ఏరియాలో వాడకుండా మరోచోటికి తరలించడంతో అక్కడే నిత్యం నాలలో ప్రవహించే నీరు జాం అవుతుంది.అందుకని అధికారులు నీటి ప్రవాహం కొనసాగడమే కాకుండా, అందులో చెత్త చెదారం పడకుండా నాల కవర్లు వేసి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించిన విషయం విదితమే!కానీ మార్కెట్ అధికారులకు పట్టవు స్థానిక బాధలు.? అదిగాక మార్కెట్లో ఏం జరుగుతుందో పట్టించుకోరు మేధావులు.

### అనుమతులు లేకుండా పనులు

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో నాల కవర్ల చోరీ.? బోయిన్ పల్లి మార్కెట్ లో ఏ పని చేయాలన్నా"మార్కెటింగ్ డిపార్ట్మెంట్ "అనుమతులు తప్పనిసరి.అలాంటిది ఓ అస్మదియుడు ఏకంగా మూడు లక్షల రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదలు పెట్టాడు.గత నెలన్నర రోజుల నుంచి కొనసాగుతున్న "యుజిడి" పనులు మార్కెట్ కమిటీ, అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది.లొపాయి కారణంగా ఏమైనా ఒప్పందం కుదిరిందా? లేక ఏమైనా ఇతరత్రా కారణాలు ఉన్నాయా అని ప్రశ్నిస్తున్నారు.టి ఎమ్మార్పీఎస్ నేత ఇటుక గోపి.నిత్యం మార్కెట్లో రౌండ్స్ వేసే సిబ్బంది ఎప్పటికప్పుడు సమాచారం అధికారులకు ఇస్తారు.కానీ ఈ విషయంలో ఎందుకు జాప్యం చేశారు.ఏమైనా విషయం ఉందా.అసలు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన నాల కవర్లు ఓ ప్రైవేట్ వ్యక్తికి మరో చోట వెయ్యాలని ఆదేశించిన వ్యక్తి మార్కెట్ అధికారా.? లేక కమిటీ చైర్మన్.? ఎవరు.? దీని పై పూర్తి స్థాయిలో నివేదిక కావాలని బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీని త్వరలో కోరుతాం.సమాధానం ఇవ్వక పోతే ఉన్నతాధికారులను సంప్రదిస్తామని,లేకపోతే సర్కార్ సొమ్మును చోరీ చేసిన వారిపై బిఎన్ఎస్ చట్టం ప్రకారం (పిడిపిపి)ప్రివెన్షన్ ఆఫ్ డామేజ్ టూ పబ్లిక్ ప్రాపర్టీ.(నాన్ బెయిలబుల్ కేసు) సెక్షన్:427 కింద కేసు నమోదు చేసెదాకా విస్మరించమని సికింద్రాబాద్ కంటోన్మెంట్ పౌరుడు,టి ఎమ్మార్పీఎస్ నేత ఇటుక గోపి వెల్లడించారు.

## ప్రజల ఆస్తుల రక్షణే ధ్యేయంగా రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు

- వివాదాలు ఆస్కారం లేకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ
- భూ ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు విపత్తు నిర్వహణకు రూ.3,867.52 కోట్ల కేటాయింపు
- బడ్జెట్ కేటాయింపులపై చర్చ సందర్భంగా రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్




అమరావతి(ప్రశ్న న్యూస్) శాసనసభలో శుక్రవారం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్, విపత్తు నిర్వహణ పద్దు కింద రూ. 3,867.53 కోట్ల బడ్జెట్ కేటాయింపులను రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాన సత్యప్రసాద్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా బడ్జెట్ కేటాయింపులపై జరిగిన చర్చలో మంత్రి అనగాని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పాపాలను ఇప్పటికీ కడుగుతూ ఉన్నామని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో వైసీపీ నేతలు ప్రభుత్వ, ప్రజల భూములను కబళించారని అన్నారు. రీ సర్వే, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను అడ్డం పెట్టుకొని లక్షా 75 వేల ఎకరాలను కాజేయలని ప్రయత్నించారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థలో పూర్తి స్థాయి సంస్కరణలు తీసుకొచ్చి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. సర్వే, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే డిజిటల్ వ్యవస్థలో కలిపి..ట్యాంపర్ చేయడానికి వీలులేకుండా బ్లాక్చైన్ టెక్నాలజీతో భూమి రికార్డులను భద్రంగా ఉంచుతున్నామన్నారు. పాత రెవెన్యూ రికార్డులను అత్యాధునిక టెక్నాలజీతో స్కాన్ చేసి, సురిక్ష, శాశ్వత డిజిటల్ గుర్తింపుతో భద్రపరుస్తున్నామని, దీంతో ఫైల్ పోయింది అనే సమస్య ఉండదని, బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా లిటిగేషన్ సమస్యలను కూడా తగ్గుతాయని చెప్పారు. వెబ్ల్యాండ్లో ఉన్న పాత పొరపాట్లను సరిచేసే ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని, దీని వల్ల విశ్వసనీయ, ఖచ్చితమైన, వివాదాలకు ఆస్కారం లేని భూ రికార్డులు సిద్ధమవుతాయని చెప్పారు. ప్రతి వారం జిల్లా స్థాయిలో రెవెన్యూ క్లినిక్స్ నిర్వహించి రెవెన్యూ అధికారులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి అక్కడికక్కడే ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. కేసుల స్థితిని ఆన్లైన్లో తెలుసుకునేందుకు, పర్యవేక్షించేందుకు ఆన్లైన్ రెవెన్యూ కోర్టు మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశపెట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి తన బొమ్మల పిచ్చితో తప్పులతో కూడిన నాసిరకం పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని మిమర్శించారు. తమ ప్రభుత్వం మాత్రం పట్టాదార్ పాస్బుక్ ముద్రించే ముందు ఈ కేవైసీ ద్వారా ప్రతి వ్యక్తి తన వివరాలను చెక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, పొరపాట్లు ఉంటే గ్రామానికే వచ్చి సరిచేస్తారని, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు.

## మత్స్యావతారంలో నారసింహుడు







యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో వార్షిక బ్రహ్మో త్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 11 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం ఉదయం మత్స్యావతార అలంకారం, శేష వాహన సేవ వేదపారాయణములు వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శేష వాహనంపై మాడవీధుల్లో ఊరేగుతూ స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాలసందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారులు సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, రద్దు చేశారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఇవో భవాని శంకర్ పాల్గొన్నారు.

## దిక్కులేని అన్నా చెల్లెలు

### ఆదుకున్న బద్వేలు అధికారులు



**బద్వేలు** బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలం రేకలకుంట గ్రామానికి చెందినటువంటి "అన్నా-చెల్లెళ్ల బంధం" అనేటువంటి వృద్ధుల విషయం మంత్రి నారా లోకేష్ దృష్టికి చేరడంతో ట్విట్టర్ ద్వారా కడప జిల్లా కలెక్టర్ గకి తెలపడం జరిగింది. కడప జిల్లా కలెక్టర్ అయినటువంటి చెరుకూరి శ్రీధర్ బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ ని ఆదేశిస్తూ వారిని వివరాలు అడిగి తెలుసుకుని వారికి అవసరం అయినటువంటి సహాయాన్ని, ప్రాథమిక అవసరాలు సమకూర్చమని చెప్పగా, , బద్వేల్ ఆర్డీవో ఏ చంద్రమోహన్ గోపవరం మండల ఎమ్మార్వో జీవన్ చంద్రశేఖర్ వారి సిబ్బంది తోటి సదరు వృద్ధులను వారు నివాసం ఉంటున్నటువంటి పీపీ కుంటకు చేరుకొని కలవడం జరిగింది.తర్వాత వారిలో అందుబాటులోనే ఉన్నటువంటి ఒకరైన పొంతగిరి లక్ష్మీనారాయణమ్మ కి అవసరమైన ఆధార్ కార్డు సైతం లేకపోవడంతో ఆర్డీవో చర్వతీసుకొని తక్షణమే స్థానిక సచివాలయానికి తీసుకువెళ్లి ఆధార్ ఎన్రోల్మెంట్ చేయించడం జరిగింది.అదేవిధంగా సదరు వృద్ధులను బద్వేల్ మున్సిపాలిటీ పరిధి గాంధీనగర్లో ఉన్నటువంటి ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో చేర్పించి ఇక్కడ ఉన్నటువంటి నిర్వాహకులు పిడతల రవికుమార్, ఆశ్రమ నిర్వాహకులకు అప్పగించి వారికి అవసరమైనటువంటి సేవలను అందించాలని వారి బాగోగులు చూసుకోవాలని వివరిస్తూ వారికి మూడు జతలు బట్టలు 5000/- రూపాయల నగదు అందజేయడం జరిగింది. నైట్ షెల్టర్ లో చేర్పించి స్థానికంగా ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్కి ఆదేశిస్తూ ఆమెకు అవసరమైనటువంటి వైద్య పరీక్షలు చేయించి మందులను ఇప్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గోపవరం తాసిల్దార్ . జీవన్ చంద్రశేఖర్ వారి సిబ్బంది అలాగే బద్వేలు మున్సిపల్ కమిషనర్,నరసింహారెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వైభవం

### - కడప జిల్లా లంకమల క్షేత్రంలో రికార్డు స్థాయి ఆదాయం!



**బద్వేలు** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బద్వేల్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ లంకమలేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు . విజయమ్మ మార్గదర్శకత్వంలో, నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ కే. రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారి పట్ల భక్తులు చాటుకున్న అచంచలమైన భక్తి, ఆలయ ఆదాయ వివరాల్లో ప్రతిబింబిస్తోంది.

**ఆదాయ వివరాలు: మొత్తం ఆదాయం:** ఉత్సవాల సందర్భంగా ఆలయానికి మొత్తం రూ. 14,20,000 ఆదాయం చేకూరింది.సదింపుల రికార్డు: జిల్లాలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కేవలం సదింపుల ద్వారానే రూ. 5,06,935 లభించింది.అదనపు వనరులు: దర్శనం టికెట్ల ద్వారా రూ. 1,23,360, హుండీ ద్వారా రూ. 2,37,478, తలనీలాల ద్వారా రూ. 1,40,000, మరియు టెంకాయల వేలం ద్వారా రూ. 38,000 ఆదాయం లభించగా, భక్తులు 29 గ్రాముల బంగారాన్ని స్వామివారికి సమర్పించారు.అధికార యంత్రాంగం - కమిటీ సభ్యుల అద్భుత సహకారం:ఈ ఉత్సవాలు ఇంతటి ఘనవిజయానికి కారకులైన వివిధ శాఖల అధికారులకు రితేష్ రెడ్డి ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా:జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , జిల్లా ఎస్పీ నచికేతన్ సెల్కే విశ్వనాథ్ , డి.ఎఫ్.ఓ వినీత్ కుమార్ మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ గారు, బద్వేల్ ఆర్.డి.ఓ చంద్రమోహన్ , రూరల్ సి.ఐ కృష్ణయ్య , అర్బన్ ఎస్.ఐ కొండారెడ్డి , ఎమ్మార్వో ఉదయభాస్కర్ రాజు , ఎఫ్.ఆర్.ఓ నయీమ్ ఆలీ సిద్ధవటం ఎఫ్.ఆర్.ఓ కళావతి , ఎక్సైజ్ డిపార్ట్మెంట్, బద్వేల్ ఎం.పి.డి.ఓ మల్లేశ్వరి సభ్యులు మరియు మెడికల్ డిపార్ట్మెంట్ అధికారులు ఈ ఉత్సవాల విజయవంతానికి ఎంతగానో సహకరించారు.దేవస్థానం చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి, బద్వేల్ మండల క్లస్టర్ ఇన్ఛార్జ్ బిజివేముల రామచంద్రారెడ్డి కమిటీ సభ్యుల పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం వల్లే ఈ అపూర్వ విజయం సాధ్యమైంది. మన బద్వేల్ నియోజకవర్గంలోని ఈ పుణ్యక్షేత్రం ఇంతటి వైభవాన్ని సంతరించుకోవడం గర్వకారణమని, భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ క్షేత్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## సైన్స్ మ్యూజియం పునరుద్ధరణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్** జిల్లా కేంద్రంలోని పురాతన పాఠశాల పరిధిలోగల జిల్లా సైన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజియంలో పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్న గదులను పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన ఆర్ట్ క్రాఫ్ట్ ప్రదర్శన గురించి పలు సూచనలు ఇచ్చారు. బిర్లా ప్లాంటోరియం నుండి సప్లై చేయబడిన ఇన్ఫినిటీ వెల్ , డిఎన్ఏ మోడల్, బయాలజికల్ మోడల్స్, గ్లోబ్ మోడల్, మ్యాగ్నెటిక్ లైన్స్, వరల్డ్ క్లాక్, సోలార్ పవర్ వంటి ఎగ్జిబిట్ లను పరిశీలించారు. మ్యూజియంలో ఏర్పాటు చేయబోయే ప్రతి ఎగ్జిబిట్ గురించిన పూర్తి సమాచారం ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థులు మ్యూజియం ని సందర్శించి విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకుని వెళ్లేలా తీర్చిదిద్దాలని సూచించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి మ్యూజియంను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని సైన్స్ అధికారులను ఆదేశించారు. జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హన్మక్కపల్లిలో చిరుత కలకలం...

# ఆవు దూడ మృతి

-గ్రామస్తులకు పోలీసుల హెచ్చరికలు

- చిరుత,ఆనవాళ్లు కనిపించినా ఫారెస్ట్/పోలీసులకు సమాచారం అందించాలి

- వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ : చల్లా వెంకట్రాజం





**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని హన్మక్కపల్లి గ్రామంలో చిరుత సంచారం భయాందోళనలు రేపింది. గ్రామానికి చెందిన రైతు రోమాల భూమయ్య పొలం వద్ద కట్టేసిన ఆవు దూడపై చిరుత దాడి చేసి చంపిన ఘటన వెలుగులోకి వచ్చింది.సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో చిరుత అడుగుల ముద్రలను గుర్తించి, దాడి జరిగినట్లు నిర్ధారించారు. గ్రామం చుట్టుపక్కల ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.ఈ ఘటనపై వేములవాడ రూరల్ ఎస్ఐ చల్లా వెంకట్రాజం మాట్లాడుతూ, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “పొలాలకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. పశువులను రాత్రి సమయంలో పొలాల వద్ద కట్టకుండా ఇంటి వద్ద భద్రంగా ఉంచాలి. అవసరం లేకుండా రాత్రివేళ బయటకు వెళ్లకూడదు. చిరుత కనిపించినా, ఆనవాళ్లు గమనించినా వెంటనే పోలీసులకు లేదా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి” అని తెలిపారు.ప్రజలు ఆందోళన చెందకుండా, అధికారుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మంథని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో

# ఏసీబీ సోదాలు

- అవినీతి తిమింగిలాలు. - ఏ1. గా కాసర్ల రాజేందర్
- ఎ2. రషీద్. - కార్యాలయంలో అంతా అవినీతే...
- లంచం అడిగితే చెప్పండి - మంథనిలో అవినీతి జలగలు పట్టివేత...
- లంచం ఇస్తేనే పని చేస్తారట... - సబ్ రిజిస్టర్, డాక్యుమెంట్ రైటర్ పట్టుకున్న ఏసిబి అధికారులు
- అవినీతి అధికారుల్లో భయాందోళన... - పారిపోయిన డాక్యుమెంట్ రైటర్లు...



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అంతా అవినీతేననీ ముందు నుండి అభియోగాలు ఉన్నాయి.శుక్రవారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా అవినీతి జలగలు ఏసీ అధికారుల వలలో చిక్కారు. మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన కన్నూరి బాపు 300 చదరపు గజాల స్థలం రిజిస్ట్రేషన్ కొరకు సబ్ రిజిస్టర్, డాక్యుమెంట్ రైటర్ 16500 రూపాయలను డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీ అధికారులను సంప్రదించాడు. పక్కా సమాచారంతో లంచం ఇస్తుండగా సబ్ రిజిస్టర్ కాసర్ల రాజేందర్ తో పాటు డాక్యుమెంట్ రైటర్ రషీద్ ను ఏసీబీ అధికారులు గళం వేసి పట్టుకున్నారు. వీరిద్దరి అధికారులు కార్యాలయంలో విచారించారు. ఏ1 గా సబ్ రిజిస్టర్, ఏ2 గా డాక్యుమెంట్ రైటర్ ను కేసు నమోదు చేసి కరీంనగర్ ఎసిబి కోర్టులో ఇద్దరిని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు ఏదైనా పనికి కార్యాలయంలో లంచం అడిగితే కరీంనగర్ ఏసి బి డి ఎస్ పి 1064 నెంబర్ తో పాటు 9154388954 నెంబర్లకు ఫోన్ చేయాలని కరీంనగర్ ఇన్చార్జి ఏసిబి డిఎస్పి మధు తెలిపారు. ఏసీబీ సీఐలు , ఏసీ అధికారులు ఉన్నారు. ఏసీబీ మంథని కి ఎంటర్ అవడంతో డాక్యుమెంట్ రైటర్లు షట్టర్లకు తాళం వేసి పరారయ్యారు.దీంతో మంథనిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు ఒకసారిగా ఆందోళన చెందారు.అవినీతి అధికారులు భయాందోళ చెందినట్టు తెలుస్తుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇలాంటి లంచాలు ఇవ్వాలని పిడిస్తే ఏసీబీ అధికారులు నిగా పెట్టి ఇటువంటి అవినీతి తిమింగలాలను ఏరిపారాయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే రసమయి

- నూతన దంపతులను ఆశీర్వదించిన మంద కృష్ణ మాదిగ



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట గ్రామ మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు బోయిని కొమురయ్య కుమార్తె వివాహ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ,“కుటుంబ బంధాలు సమాజానికి బలమైన పునాది. యువ దంపతులు పరస్పర అవగాహనతో, విలువలతో జీవితం సాగిస్తే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు. అమ్మాయిల విద్య, సాధికారతతో కుటుంబాలు బలపడతాయి. నూతన దంపతులు సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవించాలని కోరుకుంటున్నాను” అని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్, వచ్చునూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పులేటి ఉమ మర్యాదపూర్వకంగా మంద కృష్ణ మాదిగను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు

# నూతన దంపతుల సంకల్పం

- చిందం కుటుంబంలో ఆనందోత్సాహాలు ౦

- గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సందేశం





**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిందం రమేష్ సోదరుడు చిందం తిరుపతి -- రమా దంపతుల పెద్ద కుమార్తె తేజస్విని -- రాజు వివాహం వేములవాడ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో శుక్రవారం అంగరంగ వైభవంగా హిందూ సాంప్రదాయ బద్ధంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగింది.వివాహ వేడుక అనంతరం ఫంక్షన్ హాల్ పార్కింగ్ ఆవరణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా నూతన దంపతులు మొక్కను నాటారు.ఈ సందర్భంగా నూతన దంపతులు తేజస్విని -- రాజు మాట్లాడుతూ, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపకర్త, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పర్యావరణ పరిరక్షణ దిశగా చేస్తున్న కృషి తమను ఎంతగానో ప్రభావితం చేసిందన్నారు. వివాహం వంటి శుభకార్యాన్ని ఒక మంచి సంకల్పంతో ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ముఖ్యమైన వేడుకల సందర్భాల్లో కనీసం ఒక మొక్క నాటి దానిని పరిరక్షించాలనే సందేశాన్ని సమాజానికి ఇవ్వాలనుకున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం మనందరి కర్తవ్యమని నూతన దంపతులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు,హరితసేన సభ్యులు కమల్ గౌడ్,తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## వీధి కుక్కలను, కోతులను నుండి నియంత్రించాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన 26వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ దీపక్ కుమార్





**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** మెదక్ పట్టణంలోని 26వ వార్డు లోనీ ఆజంపుర, శాంతినగర్ లో వీధి కుక్కలను మరియు కోతులను నియంత్రించాలని 26వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దీపక్ కుమార్ మున్సిపల్ కమిషనర్ ను వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ నిన్న శాంతినగర్ లో వీధి కుక్క కాటు వేయడంతో మహిళ తీవ్ర గాయాల పాలవడం జరిగిందని తక్షణమే నేను స్పందించి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించడం జరిగిందని ఆయన తెలిపారు, విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, పిల్లలు పాఠశాలకు వెళ్లి వచ్చేవరకు తల్లిదండ్రులు భయాందోళనలో ఉంటున్నారని తెలిపారు, ఇప్పటికైన మున్సిపల్ కమిషనర్, అధికారులు స్పందించి కుక్కలను, కోతులను నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తుక్కాపూర్ గ్రామ అభివృద్ధి కేవలం

# కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

- మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలం పరిధిలోని శుక్రవారం నాడు తుక్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం మాట్లాడుతూ తుక్కాపూర్ గ్రామ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారు తెలిపారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ఎన్నో సంక్షేమ ఫలాలను పేద ప్రజలకు అందించే దిశగా ముందుకు సాగుతుందని వారు తెలిపారు నిరుపేదలకు కడుపునిండా సన్నబియ్యంతో కుటుంబంలో పెద్ద కొడుకు లాగా ఉంటూ , అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడం జరిగింది మరియు ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేసి వారి ఆడబిడ్డలకు తోడుగా ఉంటూ 500 కే గ్యాస్ కనెక్షన్ ఉచిత విద్యుత్, కోటి మంది ఆడపడుచులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసి మరియు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారి సొంత ఇంటి కలను నెరవేర్చుకున్నా ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీకి దక్కిందని వారు తెలిపారు భారతదేశంలో ఏ రాష్ట్రం లేని అభివృద్ధి కేవలం తెలంగాణలో రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి పరిపాలన అందిస్తున్న వారు ధీమా వ్యక్తం చేశారు కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామాన్ని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయ గౌడ్ మరియు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మరియు జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలోని సిసి రోడ్లు గాని వీధి దీపాలు గాని డ్రైనేజ్ సమస్యలు గానీ కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి చెందుతుందని తుక్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం తెలిపారు తుక్కాపూర్ గ్రామంలో ఏ సమస్య ఉన్న గాని తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను జిల్లా నాయకులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తుక్కాపూర్ మాజీ గ్రామ సర్పంచ్ మాధవి శ్రీశైలం మీడియా సమావేశంలో తెలిపారు .

# ఏపీలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గింది

- సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు
- గత ప్రభుత్వంలో మహిళలు బయటకు రావడానికి భయపడేవాళ్లు
- కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు గీత దాటితే కటకటాలే - హోం మంత్రి అనిత



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే కూటమి నాయకత్వంలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గిందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోంశాఖ బడ్జెట్ డిమాండ్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సైబర్ నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా అంటూ రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి అనిత హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని, అది లేకనే గత ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు.కూటమి ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ చక్కగా పనిచేయడం వల్లే క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. అందుకే దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు సాధించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు రావడానికి కూడా భయపడేవాళ్లు అని, చట్టబద్ధత లేని దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి ఉందన్నారు. శక్తి యాప్, శక్తి టీమ్స్ తో మహిళా రక్షణకు కృషి చేస్తున్నామని చెప్పారు. అందుకే రాష్ట్రంలో మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని స్పష్టం చేసారు.తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని, గీత దాటితే కటకటాలే అని హెచ్చరించారు.సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలకు వివిధ కార్యక్రమాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు.

# సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ నేత హత్య



**సిద్దిపేట (ప్రశ్న న్యూస్)** సిద్దిపేట జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. జిల్లాలోని దుబ్బాక మున్సిపాలిటీ పరిధి చెల్లాపూర్ వార్డుకు చెందిన వంగ బాల్ రెడ్డి అనే కాంగ్రెస్ నాయకుడు దారుణ ఎ ా త ్య క ు గురయ్యాడు.ఆయనను రాజక్క పేట గ్రామ శివారులో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. విషయం తెలిసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.బాల్ రెడ్డి పై దాడి చేసి హత్య చేయడంతో పాత కక్ష్యలు ఏమన్నా ఉన్నాయా; లేక భూ తగాదాలు కారణమా అనే కోణంలో విచారిస్తున్నారు. బాల్ రెడ్డికి ఎవరైన శత్రువులు ఉన్నారా.? అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. హత్య జరిగిన విషయం స్థానికులకు తెలవడంతో పెద్ద ఎత్తున ఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగిన విధానాన్ని చూసి ఉలిక్కిపడ్డారు. కాగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాల్ రెడ్డి హత్య దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# నేటి నుండి వాలీబాల్ టోర్నీ

- ఇందులో 30 జట్లు పాల్గొంటున్నట్లు గరిసెల సురేందర్ ముదిరాజ్ వెల్లడి



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** నేటి నుండి రెండు రోజులపాటు గుండ్ల పోచంపల్లి డివిజన్ గౌడవల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ తెలిపారు.ఈశ్వర్ చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టోర్నమెంట్ లో గుండ్ల పోచంపల్లి డివిజన్ చెందిన అన్ని గ్రామాల నుండి 30 జట్లు పాల్గొంటాయని సురేందర్ ముదిరాజ్ తెలిపారు. యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ హోదాలో ఉన్న ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు యువకులు, పేరుపేరునా అందరూ తప్పకుండా హాజరై యువకులకు స్ఫూర్తి ఇవ్వాల్సిందిగా సురేంద్ర ముదిరాజ్ కోరారు.గౌడవల్లి ఔటర్ రింగ్ రోడ్డు శివాజీ చౌరస్తా వద్ద ఈ టోర్నమెంట్ జరుగుతుందని గరిసెల సురేందర్ ముదిరాజ్ తెలిపారు.

# కుటుంబవిలువల ప్రతిబింబం:లోకేష్ సంప్రదాయం

- కూటమి ప్రజాప్రతినిధులతో కొనసాగుతున్న విందు సమావేశాలు





**అమరావతి (ప్రశ్న న్యూస్)** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందు సమావేశాలు కుటుంబ విలువలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయి. రాజమహేంద్రవరం, నర్సాపురం పార్లమెంటు సెగ్మెంట్ల ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులకు ఉండవల్లి నివాసంలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ విందు సమావేశం ఏర్పాటు చేశారు. కృష్ణా నది ఒడ్డున గోదావరి జిల్లా అతిథులకు మరిచిపోలేని ఆతిథ్యం ఇచ్చారు. ఈ ఆత్మీయ కలయిక వనభోజనాలను తలపించింది. పెద్దల మాటలు, పిల్లల ఆటలు, మహిళల పలకరింపులతో సందడి వాతావరణం నెలకొంది. టీడీపీ, బీజేపీ, జనసేన ప్రజాప్రతినిధులంతా హాజరై కూటమి అంటే మూడు పార్టీలు కాదు, ఒక్కటే అని చాటిచెప్పారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రత్నం పెన్ ను లోకేష్ కు అందించారు. లోకేష్ దంపతుల చిత్రాన్ని వస్త్రంపై ఎంతో ఓపిగ్గా ఎంబ్రాయిడరీ చేసి కానుకగా ఇచ్చారు మరో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్. విందు అనంతరం మహిళలకు మంగళగిరి పట్టుచీరలు కానుకగా అందజేశారు. ఈ ఆత్మీయ విందుకు రాజమండ్రి పార్లమెంటు నుంచి ఎమ్మెల్యేలు మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు-జనసేన ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమండ్రి సిటీ, గోరంట్ల బుచ్చయ్యచౌదరి రాజమండ్రి రూరల్ ముప్పిడి వెంకటేశ్వరరావు కొవ్వూరు మద్దిపాటి వెంకటరాజు గోపాలపురం, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనపర్తి-బీజేపీ బత్తుల బలరామకృష్ణ రాజానగరం-జనసేన, సోము వీర్రాజు ఎమ్మెల్సీ-బీజేపీ నర్సాపురం పార్లమెంటు నుంచి ఎంపీ కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ బీజేపీ, ఎమ్మెల్యేలు మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఉండి బొమ్మిడి నాయకర్ నర్సాపురం-జనసేన బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లి గూడెం -జనసేన పితాని సత్యనారాయణ ఆచంట పులపర్తి రామాంజనేయులు భీమవరం -జనసేన, ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకుకుటుంబసభ్యులతో హాజరయ్యారు.

## ఉత్తరాంధ్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్



విశాఖపట్నం(ప్రశ్న న్యూస్ ) భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జనతా వారధి ప్రజలకు ప్రభుత్వానికి వారధి కార్యక్రమం లో భాగంగా బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జనతా వారధి ఉత్తరాంధ్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రజలకు ఎంతో కాలంగా పరిష్కారం కాని సమస్యలను అర్జీలను స్వీకరించి ఈ జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ జనతా వారధి కార్యాలయంలో ప్రతి శుక్రవారం ఒక ఎమ్మెల్యే అందుబాటులో ఉంటూ ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఉత్తరాంధ్ర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్, బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి ఎన్. విజయానంద రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు, దడి పురుషోత్తం రమేష్, జె దామోదర్ యాదవ్, జనతా వారధి జనతా వారధి కార్యక్రమం కన్వీనర్ పొలిమేర శ్రీనివాస రావు, జె దామోదర్ యాదవ్ తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఆర్గనైజ్డ్ పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**- 14 మంది అరెస్ట్, నగదు వాహనాల స్వాధీనం**



అనకాపల్లి(ప్రశ్న న్యూస్) బుచ్చయ్యపేట జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆదేశాల మేరకు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా, కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు పర్యవేక్షణలో బుచ్చయ్యపేట ఎస్సై ఎ.శ్రీనివాసరావు సిబ్బంది ఈరోజు తెల్లవారుజామున మెరుపు దాడి నిర్వహించారు.?బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ధైపురం గ్రామ శివారున ఉన్న 'సిరివనం లే-అవుట్' నందు కొంతమంది ఆర్గనైజ్డ్ క్రైమ్‌లో భాగంగా పెద్ద ఎత్తున డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారంతో పోలీసులు వ్యూహాత్మకంగా దాడి చేసి, ఘటనా స్థలంలో 14 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

### స్వాధీనం చేసుకున్న సొత్తు: ?

నిందితుల వద్ద నుండి కింది వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు:
నగదు: రూ.5,600/-
కార్లు (3): బ్రెజా, మారుతి స్విఫ్ట్, స్కోడా.
ద్విచక్ర వాహనాలు (2): పల్సర్ బైక్, స్కూటీ.
మొబైల్ ఫోన్లు: 14 ఫోన్లు.
ఇతరాలు: 52 పేకాట ముక్కలు.

### నేర చరిత్ర ఉన్న నిందితులు

అరెస్టయిన 14 మందిలో 11 మంది పాత నేరస్థులుగా గుర్తించబడ్డారు. వీరిపై గతంలో విశాఖపట్నం అనకాపల్లి జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నాయని, వీరు వృత్తిపరంగా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది.?జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.?

## గర్భిణికి పురుడు పోసిన ఈఎంటి సీతారాం

- తల్లి బిడ్డ క్షేమం- మెరుగైన చికిత్స కోసం మేడ్చల్ కమ్యూనిటీ హాస్పిటల్ కి తరలింపు
- 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు, వార్డు ప్రజలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )** పురుటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీకి 108 అత్యవసర వాహన సిబ్బంది డెలివరీ చేసిన సంఘటన ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలో చోటుచేసుకుంది. ఈఎంటి సీతారాం అందించిన వివరాల ప్రకారం ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని 24వ వార్డులో నివాసముంటున్న పాణి నరేష్ కుమార్ భార్య సుగ్యని నాయక్ పురిటి నొప్పులతో బాధపడుతుందని సమాచారం అందుకున్న 108 వాహన అత్యవసర సిబ్బంది పైలెట్ తిరుపతి సహకారంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే సుగ్యని నాయక్ కు పురిటి నొప్పులు అధికమవ్వడంతో ఆసుపత్రికి తరలించేందుకు సమయం లేదని గ్రహించిన ఈఎంటి సీతారం తన ఉన్నతాధికారి అయిన ఈఆర్సీపీ డాక్టర్ శివ సూచనల మేరకు గర్భిణి సుగ్యని నాయక్ కు ఇంట్లోనే పురుడు పోయడంతో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డలు క్షేమంగా ఉండడంతో ప్రసవం అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం మేడ్చల్ కమ్యూనిటీ హాస్పిటల్ కి తరలించారు. సకాలంలో ఇంటికి చేరుకొని సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లిబిడ్డను క్షేమంగా కాపాడిన ఈఎంటి సీతారాం, పైలట్ తిరుపతిలకు సుగ్యని నాయక్ కుటుంబ సభ్యులు, వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత క్రీడల ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్
- సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్సాహభరితంగా జరిగింది. ఫైనల్‌లో విజయం సాధించిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.లక్ష, రన్నరప్ జట్టుకు రెండవ బహుమతిగా రూ.30 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు హాజరై విజేత జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## బీరంగూడ ఆలయంలో హుండీ లెక్కింపు



**అమీన్‌పూర్(ప్రశ్న న్యూస్)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బీరంగూడ లో వెలిసిన శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవాలయం హుండీ లెక్కింపును శుక్రవారం చేపట్టారు. మల్లికార్జున దేవాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ ఈవో శశిధర్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. హుండీ ద్వారా ఆలయానికి రూ.8,62,677 ఆదాయం సమకూరింది. దాంతోపాటు ప్రత్యేక దర్శనం టికెట్లు టెండర్లు అన్నదానానికి సంబంధించి మొత్తం ఆదాయం రూ.80 లక్షల 92 వేల 132 సమకూరినట్లు ఆలయ ఈవో శశిధర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా బీరంగూడ మల్లికార్జున భ్రమరాంబ దేవాలయంలో జరిగిన ఉత్సవాలలో లక్షలాదిమంది భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారని తెలిపారు. ఈ ఉత్సవాలను విజయవంతం అయ్యేందుకు సహకరించిన అధికారులకు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరండి గైడ్స్ విద్యార్థుల ర్యాలీ



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరి సమాజిక సేవకులుగా మారాలని కాసా గార్డన్ వద్ద ఉన్న గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలకు చెందిన గైడ్స్ విద్యార్థినులు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, పాఠశాల గైడ్ కెప్టెన్ కుసుమ కుమారి, యూత్ చైర్మన్ ఎస్ కె అజారుద్దీన్, స్కౌట్ మాస్టర్లు సుబ్రహ్మణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ వీరుడు సిరిపురం యాదయ్య



**తార్నాక(ప్రశ్న న్యూస్)** తెలంగాణ మలిదశ ఉద్యమ వీరుడు సిరిపురం యాదయ్య 16వ వర్ధంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద యాదయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదయ్య తెలంగాణ రాష్ట్రం కోసం ఓయూ ఎన్సీసీ గేటు వద్ద ఆత్మార్పణ చేసుకోవడం మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పిందని అన్నారు. ఆయన త్యాగాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని భవిష్యత్తులో సామాజిక తెలంగాణ లక్ష్యంగా సిరిపురం యాదయ్య గారి ఆశయ సాధన కోసం ఉద్యమకారులందరూ పాటుపడాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ నేత, ఎనగంటి రాజు నేత, మణికంఠ నేత, గుజ్జ సత్యం,అవ్వరీ వేణు నేత,చేరాల వంశీ నేత,వలిగొండ నర్సింహా,అమృత్ కళ్యాణ్ నేత, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- పోతుగల్ సంఘం నూతన భవనం ప్రారంభం
- ముఖ్య అతిథిగా హాజరైన కిషన్ రెడ్డి
- అతిథులుగా బీజేపీ నేతలు సేవెళ్ల మహేందర్, అంకర్ల యశ్వంత్
- గంగపుత్రులకు అండగా ఉంటానన్న సెంట్రల్ మినిస్టర్



**అంబర్ పేట ( ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరం పరిధిలోని అంబర్ పేట పోతుగల్ గంగపుత్ర సంఘం నూతన భవనం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరయ్యారు. తొలుత భవనానికి పూజలు చేసి ప్రారంభోత్సవం చేసిన కిషన్ రెడ్డి , పోతుగల్ గంగపుత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన కిషన్ రెడ్డి, గంగపుత్రులను అన్ని రంగాల్లో అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందన్నారు. తన పార్లమెంట్ పరిధిలోని అంబర్ పేట గంగపుత్రులతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. గంగపుత్రులంతా ఐక్యతతో ముందడుగు వేసి తమ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు అవసరమైన సహకారాలను అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా పూర్వ అధ్యక్షులు మహేందర్ , గ్రేటర్ హైదరాబాద్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అంకర్ల యశ్వంత్ అతిథులుగా విచ్చేయగా , అంబర్ పేట పోతుగల్ గంగపుత్రులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి అక్షిత్ ప్రత్యేక చొరవతో గోపమ్మ మోకాలి మార్పిడి కోసం మార్గం సుగమం

- కేంద్రమంత్రి మార్గదర్శనంలో రూ.3 లక్షల ఎల్.ఓ.సి. మంజూరు
- ప్రొసీడింగ్ కాపీ అందజేత
- నిరుపేదలకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది
- బీజేపీ యువ నేత : సూదుల సాయి అక్షిత్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన గంగిపల్లి గొపమ్మ తీవ్ర మోకాలు నొప్పులతో కొంతకాలంగా ఇబ్బందులు పడుతోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా శస్త్రచికిత్స చేయించుకోలేని పరిస్థితి ఏర్పడడంతో, ఆమె కుమారుడు గంగిపల్లి శేఖర్ భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు సూదుల సాయి అక్షిత్‌ను సంప్రదించి సహాయం కోరారు. వెంటనే స్పందించిన సాయి అక్షిత్ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి వైద్యులను గోపమ్మతో కలిసి సంప్రదించగా, మోకాలు మార్పిడి శస్త్రచికిత్సకు సుమారు రూ.3 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో సాయి అక్షిత్ ప్రత్యేక చొరవతో, కేంద్రమంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఆదేశాల మేరకు ఆయన ఓఎస్డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) ద్వారా రూ.3 లక్షల విలువైన ఎల్.ఓ.సి. (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు. శుక్రవారం సదరు ఎల్.ఓ.సి. ప్రొసీడింగ్ కాపీని బూరుగుపల్లిలో గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య--మహేష్ చేతుల మీదుగా గోపమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా సాయి అక్షిత్ మాట్లాడుతూ, "పేదలు ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యం నుంచి దూరం కావడం బాధాకరం. నిరుపేదలు ఎవరికైనా వైద్య సహాయం అవసరమైతే బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. బండి సంజయ్ మార్గదర్శకత్వంలో మరింత మంది అవసరమైన వారికి సహాయం అందించేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు సాయి అక్షిత్, బండి సంజయ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షులు నలిమెల రజినీకాంత్, బోయిని ప్రసాద్, నాయకులు దురిశెట్టి ఆంజనేయులు, కముటం ప్రభాకర్, ఆకుల కరుణాకర్, సావనపల్లి గోపి, గంగిపల్లి శేఖర్, బోయిని వేణు,బరిగె రమేష్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెదక్‌లో ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడోత్సవాలు.



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలను నేడు మెదక్ జిల్లా కేంద్రంలోని అవుట్డోర్ స్టేడియం నందు ప్రారంభించుకోవడం జరిగింది. రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి విచ్చేసిన సుమారు 700 మంది క్రీడాకారులు క్రీడోత్సవాలలో పాల్గొనడం జరిగింది. జిల్లా యువజన మరియు క్రీడల అధికారి మెదక్ జిల్లా శ్రీ రమేష్ గంగాల కార్యక్రమానికి సభాదుక్షత వహించారు. క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ యం. నగేష్ అడిషనల్ కలెక్టర్ మెదక్ జిల్లా విచ్చేసి క్రీడోత్సవాలను ప్రారంభించడం జరిగింది. మరియు శ్రీ మహేందర్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మెదక్ జిల్లా, శ్రీమతి విజయ జిల్లా విద్యాధికారిని మెదక్ జిల్లా, శ్రీ రాజిరెడ్డి జిల్లా సైన్స్ అధికారి మెదక్ జిల్లా, సాఫ్ట్బాల్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి శ్రీ శోభన్ బాబు , వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ నాగరాజు ,శ్రీ శ్రీనివాసరావు ,శ్రీ మాధవ రెడ్డి,శ్రీ మధు సుధన్ ,శ్రీ శ్రీకాంత్ , శ్రీ మధు , శ్రీ శ్యాంసుందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలకు అధికారుల అండదండలు.?

## రెండుసార్లు సీజ్ చేసిన భవనంలో యథేచ్ఛ పనులు

## మున్సిపల్ యంత్రాంగంపై తీవ్ర అనుమానాలు





కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. ఇప్పటికే రెండుసార్లు అధికారికంగా సీజ్ చేసిన భవనంలో మళ్లీ నిర్మాణ పనులు జోరుగా కొనసాగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. సీజ్ చేసిన భవనంలో పనులు ఎలా కొనసాగుతున్నాయి.? ఎవరి అండతో ఈ ధైర్యం.? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్కంఠ కలిగిస్తున్నాయి. రెండు సార్లుసీజ్ చేసిన భవనంలో మళ్లీ పనులు జరగడం పైస్థానికుల సమాచారం ప్రకారం, రెండు అంతస్తులకు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ షాప్స్ నిర్మించడంతోపాటు అక్రమ అంతస్తు నిర్మించాలని దానితో పాటు స్టిల్ట్ లో పార్కింగ్ కు వదలకుండా దుకాణాలు ఏర్పాటు చేయడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు రెండుసార్లు సీజ్ చేశారు. అయితే సీల్ ఉన్నప్పటికీ కొద్ది రోజుల్లోనే నిర్మాణ పనులు పునఃప్రారంభం కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఏ అధికారి లంచాలు తీసుకుని ఇంతలా సహకరిస్తున్నాడని స్థానికులు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు.

### సీజ్ స్టిక్కర్లు తొలగించబడ్డాయా.?

### లేక అధికారులే మౌనంగా అనుమతిచ్చారా.?

కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం లంచాల వసూళ్లలో అగ్రగామిగా నిలుస్తుందని అధికారులు సిబ్బంది ఏకమై అందిన కాడికి దండుకొని కోట్లు గడించారన్న ఆరోపణలు ఉన్నాయి. చర్లపల్లి డివిజన్ పరిధిలోని రైల్వే స్టేషన్ ముందు సీజ్ చేసిన భవనంలో పనులు జరగడం అధికారుల నిర్లక్ష్యమా.? లేక అవినీతి హస్తమా.?

సీజ్ చేసిన భవనంలో పనులు కొనసాగడం డిప్యూటీ కమిషనర్ పరిపాలనా వైఫల్యమా.? లేక ఉద్దేశపూర్వక అవినీతా.? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

అధికారులకు పలుమార్లు స్థానికులు ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్రమ నిర్మాణదారులకు ఆర్థిక అండ ఉందనే దానిని అధికారులు అక్రమ సంపాదనగా మలుచుకొని మౌనంగా ఉన్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్రపై స్థానికులు అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

### నిబంధనల ప్రకారం ఏమి చేయాలి.?

మున్సిపల్ చట్టాల ప్రకారం

సీజ్ చేసిన భవనంలో పనులు జరిపితే అది మున్సిపల్ చట్టాన్ని తీవ్రమైన ఉల్లంఘన భావించి సీల్ తొలగించడం క్రిమినల్ నేరంగా పరిగణించాలి.

భవన యజమానిపై కేసు నమోదు చేయాలి.

అవసరమైతే భవనాన్ని కూల్చివేత చర్యలు తీసుకోవాలి.

బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పనిసరి తీసుకోవాలి దీనిపై

ఉన్నతాధికారుల మౌనం ఎందుకు.?

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారుల స్పందన లేకపోవడం మరిన్ని అనుమానాలకు దారి తీస్తోంది. కాప్రా సర్కిల్ అక్రమాలకు కేంద్రంగా మారిందా.? అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో సీజ్ చేసిన భవనాలు మరిన్ని ఉల్లంఘనలు పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. "సీజ్ చేసి కూడా పనులు ఆపలేకపోతే మున్సిపల్ చట్టాల ప్రయోజనం ఏమిటి.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### ఉన్నతాధికారులు స్పందించరా.?

కాప్రా సర్కిల్ పరిధిలో చర్లపల్లి డివిజన్ రైల్వే స్టేషన్ ముందు జరుగుతున్న ఈ ఘటన మున్సిపల్ పరిపాలన విశ్వసనీయతపై పెద్ద ప్రశ్నార్థకం మిగులుస్తోంది. సీజ్ చేసిన భవనంలో పనులు కొనసాగడం యాదృచ్ఛికం కాదు అని స్థానికులు భావిస్తున్నారు. జోనల్ కమిషనర్, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పారదర్శక విచారణ జరిపి నిజాలు వెలికితీయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీ కేంద్రంగా ఏపీ

- టెక్ నైపుణ్యాలున్న యువశక్తి రాష్ట్రానికి అతిపెద్ద వనరు
- ఏఐ లివింగ్ ల్యాబ్స్, డిజైన్ ఇంజనీరింగ్ లో భాగస్వామ్యం
- ఇండియా ఏఐ-ఇంపాక్ట్ సమ్మిట్ లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు భేటీ
- సదస్సులో ఏఐ సాంకేతికత ప్రదర్శన స్టాళ్లను సందర్శించిన సీఎం







ఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్రియేటర్ ఎకానమీగా తీర్చిదిద్దేందుకు వీలుగా తగిన ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనికి వివిధ టెక్ కంపెనీల భాగస్వామ్యం కూడా అవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో టెక్ నైపుణ్యాలు ఉన్న యువశక్తి అతిపెద్ద వనరు అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. యువతను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో నిపుణులుగా తయారు చేసేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటామని వెల్లడించారు. ఢిల్లీలోని ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో ఆయన వేర్వేరుగా భేటీ అయ్యారు. భారత్ మండపంలో ఉన్న ఏపీ పెవిలియన్ లో ఆడోబ్ సీఈఓ శాంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్ కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ ఐతుకైర్ ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు.

వీరితో పాటు లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్ , ఆధార్ ఫౌండర్ సీటీఓ శ్రీకాంత్ నాదముని, కాలిఫోర్నియాకు చెందిన ఖోస్లా వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ ఖోస్లా సీఎంతో భేటీ అయ్యారు. ఏపీలో సౌర విద్యుత్ సహా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై సౌదీ ఆరామ్ కో ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో తమ కార్యకలాపాలను విస్తరించాలని సౌదీ ఆరామ్ కోను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు ఏపీ అత్యంత అనువైన ప్రాంతమని ముఖ్యమంత్రి వివరించారు. డౌన్ స్ట్రీమ్ పరిశ్రమలతో సహా సమగ్రమైన ఎకో సిస్టమ్ నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని వెల్లడించారు. ప్రముఖ టెక్ కంపెనీ ఆడోబ్ సిస్టమ్స్ సీఈఓ శాంతను నారాయణ్ తో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. ఏపీని నాలెడ్జి హబ్ గా మార్చడమే తన లక్ష్యమని ఏపీలో క్వాంటం కంప్యూటింగ్, డేటా సెంటర్లు, డ్రోన్, స్పేస్ సిటీల ఏర్పాటుపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి వివరించారు. రియల్ టైమ్ గవర్నెన్స్, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి అంశాలపై భవిష్యత్ కార్యాచరణను సీఎం ప్రస్తావించారు. వచ్చే 25 ఏళ్లపాటు దేశానికి, రాష్ట్రానికి అతిపెద్ద వనరుగా యువశక్తి మారనుందని సీఎం వివరించారు. క్రియేటర్ ఎకానమీని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి సహకారం అందించాలని అన్నారు. విద్యార్థులు, నిపుణులకు మరింత నైపుణ్యాలను అందించేలా ప్రత్యేకంగా క్రియేటర్ సాఫ్ట్ వేర్ ను అందించనున్నట్టు శాంతను నారాయణ్ తెలిపారు. ఏఐ లివింగ్ ల్యాబ్స్ తో పాటు పౌరసేవల డిజిటలైజేషన్ అంశంపై కూడా ఇరువురి మధ్యా చర్చ జరిగింది.

### ఏఐ లివింగ్ ల్యాబ్స్ తో నైపుణ్యం పెంపు

ఆంధ్రప్రదేశ్ లో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు కోసం ఎన్విడియా సంస్థ సహకారం అందించాలని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ కాలిస్టారెడ్మెండ్ కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఆ సంస్థ ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతను ప్రోత్సహించేందుకు భాగస్వామ్యం వహించాలని కోరారు.

### సమ్మిట్ లో ఏఐ సాంకేతికతను పరిశీలించిన సీఎం

పారిశ్రామిక వేత్తలతో భేటీ అనంతరం భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్లోని వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. ఎన్విడియా, నేయసా, టాటా, ఇంటెల్, మైక్రోసాఫ్ట్ సహా వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను సీఎం ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయం, వైద్యారోగ్యం, పరిశ్రమలు తదితర రంగాల్లో ఏఐ వినియోగం, వస్తున్న ఫలితాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏఐ సమ్మిట్లో టాటా సంస్థ ఏపీలో అమలు చేస్తున్న డిజిటల్ హెల్త్ రికార్డుల కార్యక్రమం సంజీవని, డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రదర్శించింది. రోబోటిక్స్ , ఏఐ డ్రివెన్ సేవలకు సంబంధించిన యూజ్ కేసెస్ ను సీఎం ఆసక్తిగా తెలుసుకున్నారు.

# ఏసీబీ వలలో విద్యాశాఖ అధికారులు



**హైదరాబాద్** సైఫాబాద్ లోని పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయంలో సుపరిటెండెంట్ గా పని చేస్తున్న ఫణిరాజ్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. రూ 70,000 లంచం తీసుకుంటూ ఏసీబీ కి రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. లంచం తీసుకున్న ఘటనలో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ కార్యలయంలో ని సీనియర్ అసిస్టెంట్ జి శ్రీధర్ కుడా దొరికిపోయాడు. ఒక స్కూలు కు 2026-27 ఏడాదికి గాను సీబీఎస్ఈ కి ఎన్ ఓ సీ జారీ చేసేందుకు లంచం డిమాండ్ చేసారు. బాధితుడు ఏసీబీకి పిర్యాదు చేసాడు. దాంతో ఏసీబీ అధికారులు లంచం నగదు ఇస్తుండగా పట్టుకున్నారు.

# ముకుందా జ్యువెలరీని ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**హైదరాబాద్** జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ శుక్రవారం ముకుందా జ్యువెలరీ షో రూమ్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ లో బంగారం ధరలు విపరీతంగా ఉన్నాయి. ప్రజలకు తక్కువ ధరలో.. 4-5% తక్కువ ధరలో బంగారం అందించాలనే ఉద్దేశ్యం తో ముకుందా జ్యువెలరీ షోరూమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇది వీరి తొమ్మిదో బ్రాంచ్. మంచి క్వాలిటీ గోల్డ్, రీజనబుల్ ప్రైజ్ లో ఇస్తున్నందుకు వీరు విజయవంతంగా ముందుకు వెళ్తున్నారు. జూబ్లీహిల్స్ లోని అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన బంగారం ను తక్కువ ధరలో అందించడం మంచి పరిణామమని అన్నారు. ముకుందా జ్యువెలరీ షోరూం డైరెక్టర్ నిఖితా రెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్టరీ అవుట్ లెట్ తో ప్రజల ముందుకు రావడం సంతోషంగా ఉంది.. ఇది తొమ్మిదో బ్రాంచ్. లైట్ వెయిట్ జ్యువెలరీ తీసుకొచ్చాం. మేకింగ్ ఛార్జ్ లు ఉండవు. ప్రారంభోత్సవం సందర్భంగా లక్షకు పైగా కొనుగోలు చేసిన వారికి 5గ్రాముల వెండి నాణెం ఉచితం. ఈ ఆఫర్ నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉంటుంది. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ఈ షోరూం ను ఓపెన్ చేసా. వచ్చే నెల వైజాగ్ లో మరో బ్రాంచ్ ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.

# మన శరీరం ఫిట్‌గా ఉండేందుకు 15 ముఖ్యమైన విషయాలు

**- డాక్టర్. డిసి. తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు:**

**- చైతన్య హాస్పిటల్ కరీంనగర్**

**కరీంనగర్** డాక్టర్. డిసి. తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్, కరీంనగర్ మాట్లాడుతూ ఉదయం త్వరగా లేవడం శరీరానికి చాలా మంచిది. ప్రతి రోజు ఒకే సమయానికి లేస్తే జీవ గడియారం సరిగా పనిచేస్తుంది. ఉదయపు స్వచ్ఛమైన గాలి శరీరానికి శక్తిని అందిస్తుంది. రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది.ప్రతిరోజూ వ్యాయామం చేయడం అవసరం. కనీసం ముప్పై నిమిషాలు వేగంగా నడవాలి. యోగా లేదా తేలికపాటి స్ట్రెచింగ్ చేయవచ్చు. ఇది గుండె మరియు కండరాలను బలపరుస్తుంది.సమతుల ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ముఖ్యము. కూరగాయలు మరియు పండ్లు ఎక్కువగా తినాలి. ప్రోటీన్ ఉన్న ఆహారం రోజూ ఉండాలి. ఫాస్ట్ ఫుడ్ తగ్గించడం మంచిది.రోజుకు తగినంత నీరు తాగాలి. రెండు నుండి మూడు లీటర్లు తాగడం ఉత్తమం. నీరు శరీరంలోని మలినాలను బయటకు పంపుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.సరైన నిద్ర తీసుకోవాలి. రోజుకు ఆరు నుండి ఎనిమిది గంటలు నిద్ర అవసరం. నిద్ర శరీరానికి విశ్రాంతి ఇస్తుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది.ఒత్తిడిని తగ్గించుకోవాలి. ప్రతిరోజూ కొంతసేపు ధ్యానం చేయాలి. లోతైన శ్వాసాభ్యాసాలు చేయడం మంచిది. మనసు ప్రశాంతంగా ఉంటుంది.చెడు అలవాట్లను మానాలి. పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం. మద్యం సేవించడం తగ్గించాలి. శరీర అవయవాలు రక్షితంగా ఉంటాయి.ఎక్కువసేపు కూర్చోవడం మానాలి. ప్రతి గంటకు ఒకసారి లేచి నడవాలి. శరీరాన్ని స్ట్రెచింగ్ చేయాలి. వెన్ను మరియు కాళ్ల నొప్పులు తగ్గుతాయి.బరువు నియంత్రణలో ఉంచాలి. అధిక బరువు అనేక రోగాలకు కారణం అవుతుంది. సమతుల ఆహారం తీసుకోవాలి. నియమితంగా వ్యాయామం చేయాలి.సూర్యకాంతి అవసరం. ఉదయం సూర్యరశ్మిలో కొంతసేపు గడపాలి. ఇది విటమిన్ డి. అందిస్తుంది. ఎముకలు బలపడతాయి.ఆహారాన్ని నెమ్మదిగా నమిలి తినాలి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. అజీర్ణ సమస్యలు తగ్గుతాయి. శరీరం పోషకాలను సరిగా గ్రహిస్తుంది..సానుకూల ఆలోచనలు కలిగి ఉండాలి. తరచూ నవ్వడం ఆరోగ్యానికి మంచిది. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. శరీరం ఉల్లాసంగా ఉంటుంది.నియమిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. వయస్సు పెరిగే కొద్దీ ఇది ముఖ్యమవుతుంది. వ్యాధులను ముందుగానే గుర్తించవచ్చు. సరైన చికిత్స పొందవచ్చు.ప్రోటీన్ సమృద్ధిగా తీసుకోవాలి. పప్పులు మరియు గుడ్లు మంచివి. కండరాలు బలపడతాయి. శక్తి పెరుగుతుంది.సమయపాలన పాటించాలి. సమయానికి భోజనం చేయాలి. సమయానికి నిద్రపోవాలి. శరీరం దీర్ఘకాలం ఫిట్‌గా ఉంటుంది.. డాక్టర్. డి సి. తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్ కరీంనగర్ తెలిపారు.

# బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**- జొన్నగిరి ఎస్సై మల్లికార్జున**



**తుగ్గలి:** జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థులకు బాల్య వివాహాలపై జొన్నగిరి ఎస్.ఐ మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో కలిసి శుక్రవారం రోజున విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రాత్రిపూట ఒంటరిగా ప్రయాణం చేయకూడదని, అదేవిధంగా చిన్నపిల్లల పట్ల కూడా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు.గ్రామాల పరిధిలో అనుమానాస్పదంగా ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ తెలియజేశారు.ప్రస్తుతం చిన్న పిల్లలపై, మహిళలపై జరుగుచున్న నేరాల గురించి పోలీసు వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈవ్ టీజింగ్,బాల్య వివాహాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు,మహిళలపై జరిగే నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ మల్లికార్జున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,జొన్నగిరి పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పేదల సొంతింటి కల సాకారం దిశగా

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం**

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** పేదల సొంతింటి కలను నిజం చేయడం, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని 14, 19 వార్డుల్లో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలు సురక్షిత గృహాల్లో నివసించే అవకాశం పొందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికర రాకేష్, కౌన్సిలర్లు తూము మధు, అన్నారం శ్రీనివాస్, కుమ్మరి శిరీష - శ్రీనివాస్, తోట రాజు, కొండా శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొదురుపాకలో నూతన వార్డు సభ్యులకు

# ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం

**- బోయినిపల్లి ఎంపీపీఓ : భీమా జయశీల**




**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** 2వ సాధారణ గ్రామ పంచాయతి ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు బోయినిపల్లి ఎంపీడీఓ భీమా జయశీల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ శిక్షణా కార్యక్రమం మొదటి విడతగా 23-02-2026 నుండి 27-02-2026 వరకు ఐదు రోజుల పాటు, రెండవ విడతగా 04-03-2026 నుండి 08-03-2026 వరకు మరో ఐదు రోజుల పాటు నిర్వహించబడనుందని,ఈ కార్యక్రమం కొదురుపాక గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించనున్నట్లు,నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు తప్పనిసరిగా హాజరై శిక్షణను పొందాలని ఎంపీడీఓ విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## వేములవాడ అభివృద్ధిపై

# స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ అల్టిమేటం

**- దళిత కౌన్సిలర్లకు అన్యాయం...!**

**- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు : నిమ్మశెట్టి విజయ్**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడలో బీఆర్ఎస్ పట్టణశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ రోడ్ల వెడల్పు, భూసేకరణ పరిహారం,రెండో బ్రిడ్జి పనుల జాప్యం, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని ఆరోపించారు. పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.దళిత కౌన్సిలర్లకు ప్రాధాన్యం ఇవ్వలేదని, బీఆర్ఎస్ బీఫాం పై గెలిచిన కౌన్సిలర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకొని వైస్ చైర్మన్ పదవి ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. అభివృద్ధిపై బహిరంగ డిబేట్‌కు సిద్ధమని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, సిరిగిరి చందు, గోలి మహేష్, కందుల క్రాంతికుమార్, జోగిని శంకర్, గుడిసె సదానందం, వెంకట్ రెడ్డి, రేగుల రాజేశం, నిమ్మశెట్టి రాజు, సత్యనారాయణ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రాధాకిషన్ రావు, రాంబాబు, గోస్కుల నర్సయ్య,మామిండ్ల కనకయ్య, చందనం శ్రీనివాస్, ప్రేమ్ చారి, ఉమర్,మిర్యాల సంతోష్,పోతు అనిల్, రఫీ, అల్లాడి శ్రీనివాస్,బొల్లం దేవరాజు,ఆసద్, రాజు, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వద్దే బస్సులు నిలుపుదల - రింగ్ రోడ్డుపై రిక్వెస్ట్ స్టాప్

**- కొదురుపాక సర్పంచ్ : డాక్టర్ కత్తెరపాక మంజుల - సుధాకర్**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని కొదురుపాక గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న బొడ్రాయి వద్ద శాశ్వత బస్సు నిలుపుదల సమస్యకు సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల - సుధాకర్ ప్రత్యేక చొరవతో పరిష్కారం లభించింది. సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు ఆధ్వర్యంలో అధికారులు బొడ్రాయి వద్ద స్థలాన్ని పరిశీలించి బస్సులు నిలిపేలా చర్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల - సుధాకర్ మాట్లాడుతూ, బొడ్రాయి వద్ద ఇకపై రెగ్యులర్‌గా బస్సులు ఆగేలా ఆర్టీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. బస్సులు ఆగకపోతే సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ (ఫోన్: 9063152130) ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.అదే విధంగా రింగ్ రోడ్డుపై రిక్వెస్ట్ స్టాప్ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇతర గ్రామాల ప్రజల సౌకర్యార్థం బొడ్రాయి వద్ద ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేందుకు కూడా సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కత్తెరపాక సుధాకర్,సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, ఆర్టీసీ అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో ఏఐ, క్వాంటం ఎకో సిస్టం కోసం ఒప్పందాలు

**- క్వాంటం-ఏఐ రంగంలో నైపుణ్య శిక్షణ-మౌలిక సదుపాయాల కల్పనపై 7 ఎంఒయులు**

**- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సీఎం చంద్రబాబు సమక్షంలో వివిధ సంస్థలతో ఒప్పందాలు**



**ఢిల్లీ(ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ను భవిష్యత్ టెక్నాలజీ రంగంలో ఛాంపియన్ గా నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతిని క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. ఈ క్రమంలో ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది.

ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో కుదుర్చుకున్న ఈ ఒప్పందాలు సీఎం చంద్రబాబు సమక్షంలో కుదిరాయి. ఏపీలో క్వాంటం-ఏఐ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన దిశగా ఈ ఒప్పందాలు ఉపయోగపడనున్నాయి.

ఏపీని క్వాంటం-ఏఐ హబ్ గా తీర్చిదిద్దడం అమరావతిలోని క్వాంటం వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి, ఏపీలో ఏఐ-క్వాంటం ఎకో సిస్టం పెంపొందించడానికి బాటలు వేసేలా ఈ ఏడు ఎంఓయులను ప్రభుత్వం కుదుర్చుకుంది. అలాగే భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ-క్వాంటం రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ శాఖల్లో ఏఐ-క్వాంటం వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది.

### సీఎం చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న 7 ఒప్పందాల వివరాలు:

క్వాంటం, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటం ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఎంఓయులో పేర్కొన్నారు. ఏఐ-క్వాంటం డిజిటిల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించేలా ఈ ఎంఒయూ ఉపకరించనుంది. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో రాష్ట్రంలోని 1 లక్ష మంది యువతకు శిక్షణ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఐబీఎంతో ఎంఓయూ చేసుకుంది. ఐబీఎం గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ ఫాం ద్వారా ఐటీ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేలా ఐబీఎం అంగీకరించింది. భారత్ లో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా టెక్ వర్క్ ఫోర్సును సిద్ధం చేసుకునే లక్ష్యాల్లో భాగంగా ఐబీఎం శిక్షణా కార్యక్రమాన్ని రూపందించింది. ఒప్పందం కార్యక్రమానికి ఐబీఎం ఇండియా ఎండీ సందీప్ పటేల్, ఆ సంస్థ దక్షిణాసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాలాజీ, ఐబీఎం రీసెర్చ్ లాబ్స్ డైరెక్టర్ అమిత్ సింఘీ తదితరులు హాజరయ్యారు.ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుపై నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ-తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దక్షిణ భారతదేశంలో మొట్ట మొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేలా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ప్రణాళిక రూపొందించింది. మౌలిక సదుపాయాలకు కేంద్రం నిధులు కల్పించనుంది. అలాగే భూమి, క్వాంటం హార్డ్‌వేర్ ను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చేలా ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ లో నేషనల్ హబ్ గా తీర్చిదిద్దేలా కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి, కంట్రోలర్ జనరల్ డాక్టర్ అలోక్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారురాష్ట్ర స్థాయి ఏఐ టెక్ హబ్-5 లేయర్డ్ స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మించేలా భారత్ జెన్-నెక్స్ జెన్-ఐబీఎంతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వంలోని వివిధ సంస్థలకు సేవలందించడంతోపాటు 22 భారతీయ భాషలను అనుసంధానించేలా ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం కార్యక్రమంలో భారత్ జెన్ సీఈఓ హృషీకేశ్ మోహల్ బాల్, ప్రతినిధి రామకృష్ణన్ లు నెక్స్ జెన్ సీఈఓ రాజగోపాల్, ఐబీఎం రీసెర్చ్ ల్యాబ్స్ డైరెక్టర్ అమిత్ సింఘీ పాల్గొన్నారు.ఏపీలోని 50 ఉన్నతవిద్యా సంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేలా ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్ బాక్స్ ఏర్పాటు చేసేందుకు కాలిబో ఏఐ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గ్రాడ్యుయేట్లు, పీజీ విద్యార్థులకు అవగాహన కల్పించడం, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కోసం ఏఐ శాండ్ బాక్స్-ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేసేలా ఎంఓయూ చేసుకున్నారు. ఏఐ ఇంటిగ్రేటెడ్ కరిక్యులమ్, నైపుణ్య శిక్షణ వంటి అంశాలపై ఫోకస్ పెట్టేలా కాలిబో సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూ కార్యక్రమంలో రాజ్ వట్టికూటి, అరబిందో సాహూ, విపుల్ వలంజీ, పింటో జోయ్సన్, జోహన్నెస్ ష్రోడర్ తదితరులు పాల్గొన్నారు.అమరావతి క్వాంటం వ్యాలీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేలా వైజర్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఏడాది చివరి నాటికి 3.50 లక్షల మంది ఏఐ-క్వాంటం లెర్నర్లు, 2027 నాటికి 6 లక్షల మందిని సిద్ధం చేసేలా ఈ ఒప్పందం ఉంది.

ఈ ఎంఓయూలో క్వాంటం సొల్యూషన్స్ హెడ్ వర్ధన్ సెహగల్, రాజ్ వట్టికూటి బృందం పాల్గొంది.ఏపీలో ఏఐ ట్యూటర్ ఏర్పాటు అంశంపై ఐఐటీ మద్రాస్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ ను అందుబాటులోకి తీసుకువచ్చేలా ఎంఓయూ కుదిరింది. ఈ కార్యక్రమంలో ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామ కోటి, ప్రొఫెసర్ మితేష్ పాల్గొన్నారు.

## విమానాశ్రయ అభివృద్ధి పనుల

# పెండింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

**- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**



తిరుపతి (ప్రశ్న న్యూస్) రేణిగుంట తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుమల శ్రీవారి దర్శనం నిమిత్తం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తిరుపతి విమానాశ్రయ అభివృద్ధిపై పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సింహ, ఎఏఐ చైర్మన్ విపిన్ కుమార్, తిరుపతి జాయింట్ కలెక్టర్ గోవిందరావు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ప్రయాణికుల రాకపోకల గణాంకాలు, వాణిజ్య అనుమతులు, భూ కేటాయింపులు, సి.ఎన్.ఎస్. ప్రాజెక్టులు ప్రధాన అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. ఇటీవల నిర్మించిన నూతన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్--సాంకేతిక భవనం, విస్తరించిన టెర్మినల్ భవనం సదుపాయాలు, భూమి అంతస్తులో చేపట్టిన ఫ్లోరింగ్ పనులను పరిశీలించారు. అలాగే ప్రణాళిక దశలో ఉన్న పలు సివిల్ పనులు, డీజీసీఏ సూచించిన రన్‌వే స్ట్రిప్ బలోపేతం, సింపుల్ అప్రోచ్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు కోసం అవసరమైన భూహస్తాంతరణ, భూసేకరణ మ్యూటేషన్ పెండింగులు, రన్‌వే 26 08 వైపుల ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అధికారులు వివరించారు. విమానాశ్రయ అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిపాలన సమన్వయంతో పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, ఎయిర్‌పోర్ట్ అధికారులు, రేణిగుంట అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ శివశంకర్ నాయక్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ల ఆహార సరఫరా పర్యవేక్షణ లోపాలను కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేయాలి: సీఈఓ వంశీధర్



గుంటూరు(ప్రశ్న న్యూస్) నగరంలోని అన్న క్యాంటీన్ల ద్వారా జరుగుతున్న ఆహార సరఫరాని కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే ట్రస్ట్ దృష్టికి తీసుకురావాలని ఏపి అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్ట్ సిఈఓ వంశీధర్ పోతుల కోరారు. కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్ల నిర్వహణపై ఏర్పాటు చేసిన కమిటీలతో శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో క్యాంటీన్ ఛారిటబుల్ ట్రస్ట్ సిఈఓ పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్యాంటీన్ల సిఈఓ మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.5కే రుచికరమైన ఆహారాన్ని పేదలకు అందించాలనే బృహత్ లక్ష్యంతో ముఖ్యమంత్రి అన్న క్యాంటీన్లను ప్రారంభించారని, కమిటి సభ్యులు క్యాంటీన్లను ఆహార సరఫరా సమయంలో పరిశీలించాలన్నారు. మౌళిక వసతుల్లో లోపాలు ఉంటే స్థానిక అధికారులకు, ఆహారంలో సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే క్యాంటీన్లను ప్రభుత్వం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నందున, నగరంలో ఎవరైనా పుట్టిన రోజు లేదా ప్రత్యేక రోజుల్లో క్యాంటీన్లకు ఆహారంకు అయ్యే ఖర్చులు ఇచ్చేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం కమిటి సభ్యులు దాతల పేర్లు క్యాంటీన్ లో బోర్డ్ ఏర్పాటు చేసి అందులో డిస్ప్లే చేస్తే ఎక్కువ మంది ముందుకు వచ్చే అవకాశం ఉందని పలు సూచనలు చేశారు.సమావేశంలో జిఎంసి అన్న క్యాంటీన్ ల నోడల్ అధికారి, ఉపా సెల్ పిఓ సింహాచలం, క్యాంటీన్ల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం

# ప్రభుత్వం చొరవ చూపాలి

**- అసెంబ్లీ లో ట్రాన్స్ జెండర్ల సమస్యలపై ప్రత్యేకంగా ప్రస్తావించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**పుట్టపర్తి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ట్రాన్స్ జెండర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వారి సంక్షేమం కోసం తీసుకోవాలనీ ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబును పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. విజయవాడ అమరావతిలో జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ట్రాన్స్ జెండర్ల సమస్యలపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీ వేదిక ద్వారా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ట్రాన్స్ జెండర్లు డిగ్రీ,నర్సింగ్ ,బిటెక్ వంటి టెక్నికల్ కోర్సులు పూర్తి చేసినవారు ఉన్నారు. గత జనవరిలో మహిళా శిశు సంక్షేమం,వయో వృద్ధులు ,వికలాంగులు ,ట్రాన్స్ జెండర్ల సంక్షేమ అభివృద్ధిపై తిరుపతి లో శాసన సభ మహిళా కమిటీ సభ్యులు పర్యటించినప్పుడు ట్రాన్స్ జెండర్లు పలు సమస్యలను కమిటీ సభ్యురాలైన తన దృష్టికీ తీసుకొచ్చారని గుర్తు చేశారు. బాగా చదువుకొన్నప్పటికీ ఎలాంటి ఉద్యోగాలు రావడం లేదని ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ట్రాన్స్ జెండర్లు కోరినట్లు తెలిపారు. అదే విధంగా వీరికి బ్యాంకులు కూడా రుణాలు ఇవ్వడం లేదని కనీసం స్వయం ఉపాధి కింద ఆర్థిక రుణాలు బ్యాంకులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. ట్రాన్స్ జెండర్ల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వానికి కోరారు.

## ఏకత్వ పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి

# అభినందనలు: తంగిరాల సౌమ్య



కంచికచర్ల(ప్రశ్న న్యూస్) గత సంవత్సరం స్థాపించబడి, స్థాపించిన మొదటి సంవత్సరం లోనే అనేక క్రీడ లలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించి కంచికచర్ల విద్యారంగ సౌరభ సుగంధాలను దిశ దిశలా వ్యాపింప చేసిన ఏకత్వ పబ్లిక్ స్కూల్ స్థాపించిన రెండవ సంవత్సరంలోనే నర్సరీ నుండి 12 వ తరగతి వరకు సీబీ ఎస్ ఇ గుర్తింపు పొంది, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకున్న ఏకత్వ యాజమాన్యం అయిన అమరనేని రమేష్ బాబు, అమరనేని జ్యోతి, అమరనేని మనోజ్, అమరనేని సింధూర, అమరనేని కార్తీక్, అమరనేని శాంతిప్రత్యూష లకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో అభినందనలు తెలియచేసి భవిష్యత్ లో ఎన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆశించారు.

# చిన్న పత్రికలకు ఎం-ప్యానల్ లేకుండా
# అక్రిడేషన్ ఎలా.?



- మాటల గారడీతో జర్నలిస్టులను మోసం చేస్తున్నారా.?
- ఐ అండ్ పీఆర్ అధికారులకు ఏమాత్రం అవగాహన లేదుగా
- మంత్రి పొంగిలేటికి సూచనలు సలహాలు ఇవ్వడం లేదా.?
- తెలంగాణలో జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ వ్యవహారం మళ్లీ వివాదాస్పదంగా మారుతోంది. మంత్రి పొంగిలేటికి, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ కు ఏమాత్రం అవగాహన లేకపోవడంతో రిపోర్టర్లు తలలు పట్టుకుంటున్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలను ఎం-ప్యానల్ చేయకుండా "అందరికీ అక్రిడేషన్ కార్డులు" ఇస్తామని ప్రకటించడం ఎంతవరకు సాధ్యం.? ఇది పరిపాలనా స్పష్టతనా.? లేక మాటల గారడీయా.? అన్న ప్రశ్నలు జర్నలిస్టు వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. మంత్రికి కూడా అవగాహన లేకుండా మీడియా ముందు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పడం హాస్యస్పదంగా మారింది.

### ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ ఎలా ఇస్తారు.?

సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం
ముందుగా పత్రిక/మీడియా సంస్థ ఎం-ప్యానల్ అవ్వాలి.ఆ తర్వాతే ఆ సంస్థకు చెందిన ప్రతినిధులకు అక్రిడేషన్ ఇవ్వాలి.
ఇది ప్రభుత్వ గుర్తింపు వ్యవస్థలో ప్రాథమిక ప్రక్రియ అయితే చిన్న పత్రికలను ఎంపానల్ చేయకుండా నేరుగా అక్రిడేషన్ ఇస్తామని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం నియమాలకు విరుద్ధమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. మంత్రికి సమాచార శాఖపై ఏమాత్రము అవగాహన లేదని ఇక అక్రిడేషన్ల విషయంలో ఇటు అధికారులకు అటు పాలకులకు అసలు అవగాహన లేకపోవడంతో రిపోర్టర్లను అయోమయానికి గురి చేస్తున్నారు. ఒకసారి ఇవ్వమని ఒకసారి అందరికీ ఇస్తామని మరి ఏం ప్యానెల్మెంట్ చేయకుండా ఎలా అందరికీ ఇస్తారు మంత్రికే తెలియాలి. ఇదే కాకుండా గత 12 సంవత్సరాల నుండి ఎం పానల్ చేయకుండా చిన్న పత్రికలను చిన్నచూపు చూశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ కూడా చిన్న పత్రికలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది దానితో వాటి నిర్వహణ అగమ్య గోచరంగా మారుతుంది, పాలకులను పొగిడే పత్రికలకే రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. దాదాపు 6 నెలల క్రితం కొన్ని పత్రికలకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎం ప్యానెల్ చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. అర్హత ఉన్న అన్ని పత్రికలకు ఎం పానల్ చేయాలి కానీ కొన్ని పత్రికలకే చేయడం వెనుక ఎవరి లాభం ఉంది.? మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాదాపు 15 పేపర్ల వరకు ఎం ప్యానెల్మెంట్ చేయడంలో అంతర్యమేమిటో.?

### చిన్న పత్రికలపై చిన్న చూపు.?

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తరహా లోనే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేకుండా పోయింది. చిన్న పత్రికలపై కక్ష కట్టిన కేసీఆర్ వాటిని ఏం ప్యానల్ చేయలేదు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే పద్ధతిని అవలంబించారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అనేక చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా సంస్థలు, సంవత్సరాలుగా ఫీల్డ్‌లో పనిచేస్తున్నాయి, స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. కానీ ఎంపానల్ విషయంలో మాత్రం నిర్లక్ష్యం ఎదుర్కొంటున్నాయి. పాలకుల దృష్టిలో
పెద్ద మీడియాకు వేరు, చిన్న పత్రికలకు వేరు ప్రమాణాలా? అని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు.

### మంత్రి పొంగిలేటి ప్రకటనపై సందేహాలు..

సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రకటనపై ఇప్పుడు కీలక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
అందరికీ అక్రిడేషన్ అంటే ప్రమాణాలు ఏమిటి.? ఎం-ప్యానల్ లేకుండా ఎలా జారీ చేస్తారు.? ఎంపిక ప్రక్రియ ఏ విధంగా పారదర్శకమా.? మీ ప్రకటనతో
నిజమైన రిపోర్టర్లకు న్యాయం జరుగుతుందా.?
స్పష్టమైన మార్గదర్శకాలు లేకుండా చేసిన ప్రకటనలతో జర్నలిస్టుల్లో అయోమయం పెరుగుతోందని జర్నలిస్టు సంఘాలు అంటున్నాయి.

### మాటల హామీలు కాదు, విధానం చెప్పండి..

జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వం ముందు కొన్ని కీలక డిమాండ్లు పెడుతున్నాయి,
చిన్న పత్రికలకు వెంటనే ఎం-ప్యానల్ చేయాలి.
అక్రిడేషన్ ప్రక్రియను పారదర్శకంగా ప్రకటించాలి. మీరు పెట్టిన అర్హతలతో ఒక్కరికి అయిన ఇండిపెండెంట్ అక్రిడేషన్ కార్డ్ వస్తుందా.?
అర్హత ప్రమాణాలను ఒక్కసారి సమీక్షించుకోండి.
నిజమైన ఫీల్డ్ జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలకులరా మాటలతో కాదు స్పష్టమైన జీఓతో రండి" అని జర్నలిస్టు సంఘాల నేతలు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

### జర్నలిస్టుల నమ్మకం దెబ్బతింటుందా.?

ఇప్పటికే అక్రిడేషన్ వ్యవస్థపై అనేక విమర్శలు ఉన్నాయి. ఈ




పరిస్థితిలో
స్పష్టత లేని ప్రకటనలు
ఎంపానల్ చేయడంలో కావాలని ఆలస్యం
చిన్న పత్రికల నిర్లక్ష్యం
ఇవి కొనసాగితే ప్రభుత్వం మీద జర్నలిస్టుల నమ్మకం దెబ్బతింటుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ ప్రకటన వెలువడడంతో కొన్ని పత్రిక సంస్థలు అక్రిడేషన్ కార్డులను 30వేల నుండి 50 వేల వరకు అమ్ముకుంటున్నాయి ఇది వ్యాపారంగా మార్చేశారు.

### ప్రభుత్వం తేల్చుకోవాల్సిన సమయం వచ్చింది..

అందరికీ అక్రిడేషన్ ఇస్తామని మంత్రి పొంగిలేటి చెప్పడం సులువుకానీ నిబంధనలు, విధానం, పారదర్శకత లేకుండా మంత్రి ప్రకటనలు అమలు అవుతాయా.?
చిన్న పత్రికలను పక్కన పెట్టి పెద్దలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తే, అది మీడియా ప్రజాస్వామ్యానికి మంచిది కాదని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు స్పష్టత ఇవ్వాలి మంత్రి పొంగులేటి ప్రకటన హామీనా.? లేక మాటల గారడీయా.?

# అధ్వానంగా మారిన బన్సీలాల్ పేట్ పార్క్

- సికింద్రాబాద్ జోనల్ పరిధిలోని పార్కుల నిర్వహణ అస్తవ్యస్తం
- పార్కుల కోసం లక్షలాది రూపాలు ఎవరి పాలు.?
- స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టి పెట్టేనా.?



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ పరిధిలోకి రాంగోపాల్ పేట్, నల్లగుట్ట జిహెచ్ఎంసి పార్కులో లక్షల రూపాయలు పెట్టి పార్కును అభివృద్ధి చేసి నిర్వహణ లేకపోవడంతో అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టికల్చర్ విభాగం రాంగోపాల్ పేట్ ప్రాంతం నిర్వాహణ చేసే అధికారులు, సూపర్వైజర్ నిర్వాహణ లోపమా.? స్థానిక మాజీ కార్పొరేటర్ పర్యవేక్షణ లోపమా.? స్థానిక



మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రజల సమస్యలపై, పార్కుపై దృష్టి పెట్టకపోవడంతో నిరుపయోగంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువత, వృద్ధులు ప్రతి ఉదయం లేచి వ్యాయామం,ఆహ్లాదం కోసం ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసినటువంటి పార్కు నిరుపయోగంగా ఉండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. జిహెచ్ఎంసి ఒకసారి అభివృద్ధి చేసిన తర్వాత నిర్వహణ కోసం ప్రతి పార్కు విస్తీర్ణం ను తీసుకొని పార్కుకు 100% నిర్వాహన ఖర్చు అయితే దానిలో 75% జిహెచ్ఎంసి ఖజానా నుండి విడుదల చేసే అవకాశం ప్రతినెలా ఉంటుంది, మిగతా 25 శాతం కాలనీ వెల్ఫేర్ నిధుల నుండి కేటాయించి 100% పూర్తిచేసి పార్కు నిర్వహణ కోసం ఖర్చు చేయవలసి ఉంటుంది ఈ 75% నిర్వహణ నిధులు దారి మల్లుతున్నాయా లేక విడుదల కాలేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారా.? అన్న ప్రశ్నకు స్థానిక ఎమ్మెల్యే తలసాని సమాధానం చెప్పాలని స్థానికులు కోరుతున్నారు. పార్కుల నిధుల వ్యవహారంలో పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కార్పొరేటర్ల పదవీకాలం ఫిబ్రవరి 10నాడు ముగియడంతో స్థానిక ఎమ్మెల్యేదే పూర్తి బాధ్యత ఉంటుందని దానిపై దృష్టి పెట్టి పార్కును ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక





ప్రజలు స్థానిక ఎమ్మెల్యేను కోరారు.గత ప్రభుత్వంలో తలసాని మంత్రిగా ఉన్నప్పుడు స్థానిక సమస్యలపై అసలు దృష్టి పెట్టలేదని కనీసం ఇప్పుడు ఎమ్మెల్యేగా అయిన దృష్టి పెట్టి పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు బస్తి కాలనీలలో ఉన్న సమస్యలు తీర్చాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పగలు బ్యూటీ పార్లర్, రాత్రి డ్రగ్స్ దందా

### - పోలీసులకు పట్టుబడిన లేడీ డాన్ 'మేడమ్ జహర్'



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని దిల్లీలో మరో 'లేడీ డాన్' గుట్టురట్టయింది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో సంబంధాలున్న ఖుస్నుమా అన్సారీ అలియాస్ నేహాను పోలీసులు అరెస్టు చేశారు. పగలు బ్యూటీ పార్లర్ నడుపుతూ, రాత్రిపూట డ్రగ్స్ సిండికేట్‌ను శాసిస్తున్న ఈమెను గ్యాంగ్‌స్టర్లు 'మేడమ్ జహర్' (అందమైన విషం) అని పిలుచుకుంటారు. ఇటీవల మహిపాల్‌పూర్ ఫ్లైఓవర్ వద్ద భారీగా డ్రగ్స్ పట్టుబడిన కేసు దర్యాప్తులో పోలీసులకు 'మేడమ్ జహర్' పేరు పదేపదే వినిపించింది. దీనిపై లోతుగా విచారణ జరపగా ఈశాన్య దిల్లీలో బ్యూటీ పార్లర్ నడుపుతున్న ఖుస్నుమానే ఆ లేడీ డాన్ అని తేలింది. బ్యూటీ పార్లర్‌ను అడ్డం పెట్టుకుని ఆమె ఈ అక్రమ వ్యాపారాన్ని ఏళ్లుగా కొనసాగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఖుస్నుమాకు లారెన్స్ బిష్ణోయ్, హాషీమ్ బాబా ముఠాలకు ఆయుధాలు సరఫరా చేసే బాబీ కబూతర్ అలియాస్ మహ్ఫూజ్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధమున్న ఆయుధాల డీలర్ సలీమ్ పిస్టల్ నుంచి బాబీ ఆయుధాలు సేకరిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య, నటి దిశా పటానీ ఇంటిపై కాల్పుల ఘటనల్లో బాబీ సరఫరా చేసిన ఆయుధాలనే వాడినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. పక్కా సమాచారంతో దిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ విభాగం ఖుస్నుమా, బాబీ కబూతర్‌తో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసింది. ఈ ముఠా ఆర్థిక మూలాలపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గతంలోనూ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన లేడీ డాన్‌లు దీప, జోయా ఖాన్‌లను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుంది


### -గూగుల్ రాకతో విశాఖ ఏఐ డేటా హబ్‌గా ఎదుగుతుందని వెల్లడి




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

## మైత్రివనం ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో అగ్ని ప్రమాదం

### - రాందేవ్ ఇన్ఫోటెక్, శివమ్ టెక్నాలజీ దుకాణాల్లో మంటలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లోని అమీర్‌పేట చౌరస్తా మైత్రివనం వద్ద ఉన్న ఆదిత్య ఎన్‌క్లేవ్ భవనం మొదటి అంతస్తులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. నీలగిరి బ్లాక్‌లోని రాందేవ్ ఇన్ఫోటెక్, శివమ్ టెక్నాలజీ దుకాణాలలో మంటలు అలముకున్నాయి. ఈ భవనంలో కోచింగ్ సెంటర్‌లు ఉంటాయి. దీనితో ఆయా కోచింగ్ సెంటర్‌లలోని విద్యార్థులు కిందకు వచ్చేశారు. విద్యార్థులను పోలీసులు, హైడ్రా సిబ్బంది నిచ్చెనల ద్వారా కూడా సురక్షితంగా తీసుకువచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేసింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదం విషయం తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా సిబ్బంది హుటాహుటిన మైత్రివనంకు తరలి వచ్చారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్యానెల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మొదటి అంతస్తు వరకు మంటలు రావడం, పొగలు రెండో అంతస్తు వరకు వ్యాపించడంతో భవనాన్ని ఖాళీ చేయించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588